విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
99492 22450
ప్రభాత సూర్య
www.suryaa.news

ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
14-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 193

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# పేదలకు శత్రువులం కాదు: సీఎం రేవంత్

## మూసీ అభివృద్ధిని బాధ్యతగా తీసుకున్నాం

## 20 టిఎంసిల గోదావరి జలాలు తరలిస్తాం



- అద్భుత నగరాన్ని కాపాడుకునే బాధ్యత మనది
- ఎవరు సూచనలు ఇచ్చినా తీసుకునేందుకు సిద్ధం
- వరదలు వస్తే ప్రజలు నిరాశ్రయులు అవుతున్నారు
- నదులను ఆక్రమించుకోవడం వల్లనే వరదలు
- మూసీ ప్రాజెక్టును విమర్శిస్తున్న వారు అక్కడ ఉండగలరా?
- మూసీ ఇన్వైట్స్' కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ప్రభాత సూర్య :**మూసీ అభివృద్ధి బాధ్యతాయుతంగా చేపట్టాలని ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విదేశాల్లో పలు నదులను సందర్శించి అధ్యయనం చేశారని, ఇప్పటికీ బృహత్కార్యాచరణ చేపట్టకపోతే భవిష్యత్ తరాలు క్షమించవన్నారు.

2లో

## మూసీ ప్రక్షాళనకు ముందే పేదలను ఖాళీ చేయిస్తారా

మూసీ పేరిట రేవంత్ లూటిఫికేషన్‌కు వ్యతిరేకం

సిఎం రేవంత్‌కు హరీష్ రావు ప్రశ్నలు



2లో



# గల్ఫ్ దేశాలకు ప్రాణసంకటంగా ఇరాన్ దాడులు

## ఇరాన్ వ్యూహాత్మక అడుగులు

- అమెరికాపై పట్టుకు వేగంగా కదులుతున్న పావులు
- కూలిన అమెరికా ఈపూ్యయలింగ్ విమానం
- ఇరాక్‌లో కూలినట్లు ప్రకటించిన అమెరికా
- తామే కూల్చామన్న ఇరాక్ రెబల్స్..తోసిపుచ్చిన అగ్రరాజ్యం

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** అమెరికా, ఇజ్రాయిల్ కలసి చేస్తున్న యుద్ధంతో ఇప్పుడు ప్రపంచం యావత్తూ అతలాకుతలం అవుతోంది. ప్రధానంగా ఇంధన సంక్షోభంలోకి నెట్టబడ్డాయి. ఈ యుద్ధం నుంచి వెన్నక్కి తగ్గలేక, ముందుకు వెళ్లలేక గింజుకుంటున్నాయి.

28లో

# రష్యా నుంచి చమురు కొనుగోళ్లు

భారత్‌కు అనమతించిన అమెరికా వాణిజ్య శాఖ

ఇంధన సంక్షోభానికి తెరదించే యత్నంగా వెల్లడి



# నిజామాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

టూరిస్ట్ బోల్తాపడి నలుగురు ప్రయాణికుల మృతి

క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు

సహాయక చర్యలు చేపట్టిన పోలీసులు

**నిజామాబాద్, ప్రభాత సూర్య:** నిజామాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఇందల్వాయి మండలంలోని గన్నారం శివారులో ఉన్న బ్రహ్మంగారి ఆలయం సమీపంలో

8లో

# గ్యాస్ సరఫరాపై భయాందోళనకు గురి కావొద్దు

## బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత లేదు

అపోహలను అడ్డు పెట్టుకుని బ్లాక్ చేస్తే ఉపేక్షించేది లేదు

- జిల్లాలో సమన్వయ కమిటీలతో తక్షణం సమావేశం ఏర్పాటు చెయండి
- గ్యాస్ కొరత పై జరుగుతున్న ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పి కొట్టాలి
- సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాలను నమ్మవద్దు
- గృహ ,ఆసుపత్రులకు,విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ ,ఆశ్రమాలకు ప్రాధాన్యత
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ
- కలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, ప్రభాత సూర్య :**అమెరికా-ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు

2లో





# తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్

డిమాండ్లతో కూడిన నోటీస్ ఇచ్చిన జెఎసి

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణ ఆర్టీసీలో మరోసారి సమ్మె సైరన్ మోగింది. టీజీఎస్ ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు సమ్మె నోటీసులు ఇచ్చారు. శుక్రవారం నాడు బస్ భవన్‌లో ఆర్టీసీ ఉన్నతాధికారులకు జేఏసీ నేతలు సమ్మె నోటీసులు ఇచ్చారు. అనంతరం లేబర్ కమిషనర్


2లో

# రైతుల కోసం అనేక కార్యక్రమాలు అమలు

పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని కృష్ణాకు తరలింపు

అన్నదాత సుఖీభవ కింద రైతు ఖాతాలో ఏటా 20వేలు జమ

సూరంపల్లిలో అన్నదాత సుఖీభవను ప్రారంభించిన సిఎం చంద్రబాబు



**విజయవాడ:** రాష్ట్రంలోని రైతులను ఆదుకుంటామని సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఇప్పుడు ఒక్కో రైతుకు రూ. 6 వేలు ఇస్తున్నామన్నారు. రైతు ఖాతాలో ఏటా రూ.20 వేలు జమ చేస్తున్నామని తెలిపారు. కేంద్రం రూ. 6 వేలు ఇస్తే.. మేం రూ.14 వేలు ఇస్తున్నామని చెప్పారు. శుక్రవారం కృష్ణాజిల్లా గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గంలోని

2లో

# ఎపి మాజీ డిజిపి హెచ్‌జె దొర మృతి

అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి

వివిధ హోదాల్లో పోలీస్ శాఖలో కీలక



# నేటినుంచి తెలంగాణ పదో తరగతి పరీక్షలు

భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

హాల్ టిక్కెట్ చూపిస్తే ఉచిత బస్సు ప్రయాణం

సకాలంలో సెంటర్‌కు చేరుకోవాలన్న అధికారులు

## నేటినుంచి తెలంగాణ పదో తరగతి పరీక్షలు

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ భారీగా ఏర్పాట్లు చేసింది. పరీక్షలు రాసే విద్యార్థులకు ఆర్టీసి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. హాల్ టిక్కెట్ చూపిస్తే దిగాల్సిన చోటు వరకు ఉచితంగా ప్రయాణం కల్పిస్తారు. ఇకపోతే పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని అధికారులు సూచించారు. ఐదు నిముషాల ఆలస్యాన్ని పరిగణనలోకి తీసుకుంటారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందులో 5,17,727మంది రెగ్యులర్, ఒకసారి ఫెయిలైన 10,512మంది విద్యార్థులు ఉన్నారు. ఈసారి ప్రైవేటు పాఠశాల నుంచి అత్యధికంగా 2,50,015 విద్యార్థులుండగా, ప్రభుత్వ బడుల నుంచి 2,07,573 మంది, సంక్షేమ గురుకులాల నుంచి 60,139 మంది విద్యార్థులు ఉన్నారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 1,582 ప్రభుత్వ, 1,094 ప్రైవేటు విద్యాసంస్థలు ఉన్నాయి. హాల్ టికెట్లు ఇప్పటికే అన్ని పాఠశాలలకు పంపించామని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు. పాఠశాల గుర్తింపు తెలియకుండా సాధారణ దుస్తుల్లోనే విద్యార్థులు పరీక్షకు రావాలని కోరారు. పరీక్షల పర్యవేక్షణకు 144 ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటుచేశామన్నారు. పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30వరకు ఉంటాయి. పదవ తరగతి పరీక్షల సమయం సమీపిస్తున్న కొద్ది విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. ఒత్తిడిని జయించడానికి విద్యార్థులు ఏకాగ్రతతో ప్రణాళికబద్ధంగా చదివితే మంచి మార్కులతో ఉత్తీర్ణులవుతారని నిపుణులు సూచిస్తున్నారు. ఇతర ఆలోచనలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పరీక్షల సమయంలో సెల్‌ఫోన్, టీవీ వైపు మనస్సు మరలకుండా చూసుకోవాలి. ప్రతిరోజూ విద్యార్థి ఏర్పాటు చేసుకున్న టైం టేబుల్ ప్రకారం చదువు కోవాల్సి ఉంటుంది. సందేహాలను విద్యార్థులు ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలి. అందుకోసం తరగతి ఉపాధ్యాయులు లేదా, మంచి స్నేహితులు, సీనియర్ల ద్వారా సందేహాలను నివృత్తి చేసుకోవాలి. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఇంట్లో చక్కటి వాతావరణం కల్పించాలి. విద్యార్థిలో ఆత్మ విశ్వాసం పెంపొందించేందుకు ప్రతిక్షణం కృషి చేయాలి. అవసరమైన ధైర్యం అందివ్వాలి. పిల్లలు ఎక్కువ సమయం చదువుకే కేటాయిస్తారు కనుక వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి. సమయానుకూలంగా విద్యార్థికి తగిన పౌష్టికాహారం అందించే ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. సమయానికి తగినంత నిద్రపోయేలా కూడా చూడాలన్నారు.

## తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్

కార్యాలయంలో సమ్మె నోటీసు ఇచ్చారు. ఆర్టీసీ సమ్మె తేదీపై 14 రోజుల తరువాత నిర్ణయం తీసుకుంటామని.. తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే సమ్మెకు వెళ్లడం ఖాయమని జేఏసీ నేతలు తేల్చి చెప్పారు.తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వెంటనే చేపట్టాలన్నారు. 2021 వేతన సవరణ 30 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలి. మహాలక్ష్మి పథకం కింద ప్రతినెలా రూ.350 కోట్లు కోత లేకుండా ఇవ్వాలి.పాత బకాయిలు రూ.2,500 కోట్లు వెంటనే విడుదల చేయాలి.ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి.ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలి.అన్ని కేటగిరీల్లో పనిచేసే ఉద్యోగులపై అధిక పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు.

## మూసీ ప్రక్షాళనకు ముందే పేదలను ఖాళీ చేయిస్తారా

**హైదరాబాద్, ప్రభాత సూర్య :**బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్‌రావు మూసి బ్యూటిఫికేషన్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 8 సూటి ప్రశ్నలు సంధించారు. వీటికి సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. శుక్రవారం ముఖ్యమంత్రి మూసి బ్యూటిఫికేషన్‌పై ప్రెజంటేషన్ ఇస్తున్న సందర్భంగా మొదట తన ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలన్నారు. మూసీ పునరుజ్జీవనానికి బీఆర్ఎస్ ఎప్పుడూ వ్యతిరేకం కాదని, మూసీ పేరిట రేవంతు చేస్తున్న లూటిఫికేషన్ కు మాత్రమే వ్యతిరేకమని ,సుందరీకరణ పేరిట వేలాది మందిని నిరాశ్రయులుగా చేస్తుండటానికి వ్యతిరేకమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వంలో మొదట మూసీ బ్యూటీఫికేషన్ కు శ్రీకారం చుట్టామని, రూ. 4వేల కోట్లతో 32 ఎస్టీపీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, గోదావరి నీళ్లను తెచ్చి మూసీలో పోసీ శుద్ధి చేయాలనీ ప్రణాళికలు వేశామని వెల్లడించారు. ఇవాళ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు చూస్తే తుగ్లన్ పాలన గుర్తుకు వస్తున్నదని ఆరోపించారు. కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించి, అభివృద్ధి పథంలో నడిపిస్తే.. రేవంతు తన తుగ్లక్ పాలనతో అధోగతి పాలు చేస్తున్నడని దుయ్యబట్టారు. . ఒకసారి మూసీ సుందరీకరణ అంటడు, మరోసారి మూసీ ప్రక్షాళన అంటడు, ఇంకోసారి మూసీ పునరుజ్జీవం అంటడు. పూటకో పేరు మార్చుతూ, రోజుకో చోట ప్రజల ఇండ్లు కూల్చే హక్కు మీకు ఎవరు ఇచ్చారని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళన మీద చిత్తశుద్ధి ఉన్న వారెవరు మొదలు మొదలే పేదల ఇండ్ల మీద పడరు . వికారాబాద్ నుంచి ఇక్కడి వరకు మురుగు నీటిని ఆపకుండా ప్రక్షాళన ఎలా చేస్తవు ? అంటూ నిలదీశారు. ఖజానా ఖాళీ అంటూనే, లక్షా 50వేల కోట్లకు టెండర్ పెట్టాడని విమర్శించారు. మూసీని బాగు చేయలనే చిత్తశుద్ధి ఉంటే మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించి అక్కడి ప్రజలతో మాట్లాడి అభిప్రాయాలు తీసుకోవాలని, ౖ÷వ్ స్టార్ హోటల్లలో, నీ జూబ్లీ హిల్స్ ప్యాలెస్ లో ఏసీల్లో కూర్చొని కాగితాలు తిరగేస్తే ఏం ప్రయోజనమని ప్రశ్నించారు. ఎలాంటి డీపీఆర్ , ప్రణాళిక లేకుండా మూసీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న నివాసాలను కూల్చుతూ, భయభ్రాంతులకు గురి చేయడం దారుణమని అన్నారు.

## ఎపి మాజీ డిజిపి హెచ్‌జె దొర మృతి

హైదరాబాద్,మార్చి13(ఆర్ఎన్ఎ): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్. జె. దొర మరణించారు. ఆయన వయస్సు 83 సంవత్సరాలు. గత కొంత కాలంగా ఆయన కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో డయాలసిస్ చేయించుకున్నారు. అనంతరం ఇంటికి తిరిగి వెళ్లారు. ఇంట్లో బాత్‌రూమ్‌లో ఆయన పడిపోయారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయన్ని నిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించినట్లు తెలుస్తోంది. 1965 ఐపీఎస్ బ్యాచ్ అధికారి హెచ్.జె.దొర.1996 నుంచి 2002 వరకు ఉమ్మడి ఏపీ డీజీపీగా దొర విధులు నిర్వహించారు. ఈ సమయంలో ఉమ్మడి ఏపీలో నక్సలైట్లను అణిచి వేయడంలో కీలకంగా వ్యవహరించారు. అలాగే సీఐఎస్ఎఫ్ డీజీగా, విజిలెన్స్ కమిషనర్‌గా సైతం దొర పని చేశారు. 943లో శ్రీకాకుళంలో హెచ్.జె.దొర జన్మించారు. తన సుదీర్ఘ జీవితకాలంలో దాదాపు 40 ఏళ్ల పాటు పోలీస్ విభాగంలో వివిధ హోదాల్లో ఆయన సేవలందించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు మొదట అడిషనల్ డీజీపీగా అనంతరం డీజీపీగా దొర బాధ్యతలు చేపట్టారు. 2002లో డిప్యూటేషన్‌పై దేశ రాజధాని న్యూఢిల్లీలో సీఐఎస్ఎఫ్ డీజీగా పని చేశారు. పోలీసు శాఖతోపాటు క్రీడారంగంలోనూ ఆయన చురుకైన పాత్ర పోషించారు. ఇండియన్ ఒలంపిక్స్, వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా పని చేశారు. 1993లో పీపుల్స్ వార్ గ్రూపు లక్ష్యంగా చేసుకున్న 40 మంది పోలీసు అధికారుల జాబితాలో హెచ్.జె.దొర పేరు కూడా ఉంది.

# పేదలకు శత్రువులం కాదు: సీఎం రేవంత్

మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డీసీఎల్) ఆధ్వర్యంలో నిర్వహించిన 'మూసీ ఇన్వైట్స్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రెండేళ్లుగా నిపుణులు, అధికారులతో క్షుణ్ణంగా ప్రతి అంశం పరిశీలించామని చెప్పారు. నిజాంలు, బ్రిటీషర్లు సికింద్రాబాద్ నగరాన్ని నిర్మించారు. ఈసీ, మూసీ వరదల నియంత్రణకు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నిర్మించారు. వందేళ్ల క్రితం నిర్మించిన జలాశయాలు నేటికీ ప్రజల దాహార్తి తీరుస్తున్నాయి. ప్రపంచ పరిణామాలు, పర్యావరణ మార్పులను పరిగణనలోకి తీసుకోవాలి. అపార మేధో సంపత్తి ఉందని చెప్పేవారు ప్రాజెక్టులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఏమైనా తప్పులు చేస్తే సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నాం అని బిఆర్ఎస్‌ను ఉద్దేశించి అన్నారు. మూసీ, ఈసీ సంగమ స్థానం లంగర్ హౌస్ వద్ద బాపూ ఘాట్‌ను పర్యాటక కేంద్రం చేస్తాం అన్నారు. కృష్ణా, గోదావరి జలాలతో ప్రజల దాహార్తి తీర్చాలని ప్రయత్నించాం. గోదావరి జలాలు 20 టీఎంసీలను మూసీకి తరలించే పనులు చేపట్టామని అన్నారు. మూసీలో నిరంతరం 2.5 టీఎంసీల గోదావరి జలాలు ప్రవహించేలా చర్యలు తీసుకుంటున్నాం. మిగతా 17.5 టీఎంసీల గోదావరి జలాలతో హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చేయత్నం చేస్తున్నాం. ఎంతో ఘనమైన మూసీ చరిత్ర కాలగర్భంలో కలిసిపోతోంది. రాజకీయ ప్రయోజనాల కోసం చరిత్రను కాలగర్భంలో కలిపేద్దామా అని ప్రశ్నించారు. మేం చేపడుతున్న ప్రాజెక్టు ఎవరికీ వ్యతిరేకం కాదు. పాతబస్తీలో మెట్రో, రోడ్ల విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అభివృద్ధి పనుల కోసం రూ. వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం



అని వివరించారు. హైదరాబాద్ నగరంలోని చెరువులను పునరుద్ధరిస్తున్నాం. అందుకు ప్రజలు మాకు ఘన స్వాగతం పలుకుతున్నారు. మూసీ అభివృద్ధిని అడ్డుకుంటున్నవాళ్లు.. మూసీ పక్కన నివసిస్తారా? అలాంటి వాళ్లకు కంటెయినర్ హౌస్‌లు ఇస్తా.. అక్కడ నివసిస్తారా? మూసీకి వరదలొస్తే వేలాదిమంది నిరాశ్రయులవుతున్నారు. నీళ్లు ప్రవహించే ప్రాంతాలను మనం ఆక్రమించుకోవడం వల్లే వరదలొస్తున్నాయి. మూసీ ప్రక్షాళన చేయకపోతే నల్గొండ ప్రజలు తీవ్రంగా నష్టపోతారు. భవిష్యత్ తరాలకు కోలుకోలేని దెబ్బ తగులుతుంది. వారి బాధల్ని కూడా పరిగణలోకి తీసుకొని ప్రాజెక్టుపై ముందుకు వెళ్తున్నాం. దీనికి అందరి సహకారం కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు.మూసీ ప్రాజెక్టుపై కొందరు ఉద్దేశపూర్వకంగా ప్రజల్ని ఆందోళనకు గురి చేశారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మరికొందరు అసంపూర్తి సమాచారంతో తప్పుడు ప్రచారం చేశారన్నారు. ప్రజలకు నిజాలు చెప్పాల్సిన బాధ్యత తనపై ఉందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఇతర దేశాలు వేగంగా అభివృద్ధి వైపు పయనిస్తున్నాయని తెలిపారు. మనం కూడా అభివృద్ధి వైపు పయనించాలనే మూసీ పునరుజ్జీవం చేస్తున్నట్లు సీఎం రేవంత్ వివరించారు. ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం ఇచ్చారన్నారు. వారికి తాము కాపాలదారులుగా ఉంటామని స్పష్టం చేశారు. సింగపూర్, దుబాయ్, లండన్, సియోల్ నగరాలలో తాను పర్యటించానని చెప్పారు. మనకు ఏం అవసరమో అక్కడ స్టడీ చేసి వచ్చామన్నారు. నదీ పరీవాహక ప్రాంతాల్లోనే ఆర్థిక వ్యవస్థ విరాజిల్లిందన్నారు. గొప్ప నగరం హైదరాబాద్‌ను నిజాం రాజులు మనకు అందించారని తెలిపారు. వందేళ్ల క్రితం నిర్మించిన జలాశయాలు నేటికీ ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయని చెప్పారు.

# గల్ఫ్ దేశాలకు ప్రాణసంకటంగా ఇరాన్ దాడులు

ఈ యుద్ధంతో ఇజ్రాయిల్ పెద్దగా నష్టపోకున్నా, అమెరికా మాత్రం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతోంది. అలాగే ఇరాన్‌ను దెబ్బతీయాలన్న లక్ష్యం నెరవేరలేదు. అంతేగాకుండా ప్రజల మద్దతుతో ఇరాన్ మరింత బలంగా దాడులను తిప్పికొట్టడానికి సిద్ధం అవుతోంది. ఇది ఓ రకంగా అమెరికాకు పెద్ద నష్టం కానుంది. రష్యా ఉక్రెయిన్‌పై యుద్ధం చేసి కాళ్లూచేతులు కాల్చుకుంటోంది. ఇప్పుడు అమెరికాదీ అదే పరిస్థితి. ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా ముజ్తబా ఖమేనీ ప్రస్తుత హెచ్చరికలు అమెరికాకు గుణపాఠం కావాలి. అమెరికా, ఇజ్రాయెల్... ఇరాన్‌ల మధ్య యుద్ధం తీవ్రస్థాయి ప్రాదేశిక రాజకీయ సంక్షోభంగా మారింది. ఈ పోరు ఇతర గల్ఫ్ దేశాలకూ, సముద్ర రవాణా మార్గాలకూ, అంతర్జాతీయ ఇంధన మార్కెట్లకూ విస్తరించడం ఆందోళన కలిగిస్తోంది. హర్మూజ్ జలసంధ వద్ద ఇరాన్ పట్టుతో ప్రపంచ దేశాలకు గమ్యం లేకుండా పోయింది. ఈ పరిస్థితిని అమెరికా అర్థం చేసుకునే స్థితిలో లేదు. ఇరాన్ అధినాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీని అమెరికా, ఇజ్రాయెల్‌లు హతమార్చడం ద్వారా ప్రత్యర్థి దేశపు బలాన్ని అంచనా వేయలేక పోయారు. అధినేతను తొలగిస్తే ఆ దేశాన్ని లొంగదీసుకోవాలన్న ఎత్తుగడలు దెబ్బతిన్నాయి. తమ అధినాయకుడి మరణం లేదా బలిదానం షియా వర్గాన్ని మరింత భీకర ప్రతిఘటనకు పురిగొల్పుతుంది. తమ అధినేత మరణం ప్రజల్లో



ప్రతీకారేచ్ఛను పెంచుతుంది. దేశాన్ని బలహీనపరచే బదులు ప్రభుత్వానికి ప్రజల మద్దతును మరింత విస్తృతం చేస్తుంది. సైనిక దాడుల్లో సాధారణ పౌరులు మరణించడం ద్వారా అమెరికా తలనొప్పులు తెచ్చుకుంది. పలుప్రాంతాల్లో ప్రజాగ్రహాన్ని పెంచుతోంది. బాధితుల వివరాలు సామాజిక మాధ్యమాల్లో, పత్రికలూ టీవీ ఛానళ్లలో వేగంగా ప్రసారమవుతూ అంతర్జాతీయ ప్రజాభిప్రాయాన్నీ, దౌత్య సంబంధాలనూ ప్రభావితం చేస్తున్నాయి. మరోవైపు, తనపై అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడి దాడికి సహకరించిన ఇతర గల్ఫ్ దేశాలపై ఇరాన్ ప్రతీకార దాడులు చేపట్టింది. ఖతార్, బహ్రెయిన్, కువైట్ తదితరాలపైనా... ముఖ్యంగా అక్కడి అమెరికా సైనిక స్థావరాలపైనా డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడింది. ఇరాన్ నేరుగా అమెరికా భూభాగంపై దాడి చేయలేక పోవచ్చు కానీ, పశ్చిమాసియాలోని అమెరికా సైనిక వసతులను కకావికలం చేయగలదు. అందుకనే గల్ఫ్ దేశాలు ఇప్పుడు సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. ఇలా జరుగుతందని అమెరికా ఊహించకపోవడం కూడా యుద్ధ వైఫల్యంగానే భావించాలి. ఓ రకంగా ఇరాన్ తెలివిగా అమెరికాను దెబ్బతీస్తోంది. అనేక గల్ఫ్ దేశాలు తమ విధానాలకు అనుగుణంగా అగ్రరాజ్య స్థావరాలకు ఆతిథ్యమిస్తున్నాయి. ఈ స్థావరాలు పశ్చిమాసియా అంతటా నిఘా కార్యకలాపాలు, నౌకాదళ మోహరింపులు, యుద్ధ విమానాల ప్రయాణాలకు వీలుకల్పిస్తున్నాయి. ప్రస్తుత యుద్ధంలో ఈ స్థావరాలపై ఇరాన్ గురిపెట్టడం ద్వారా అమెరికాను దెబ్బ కొట్టడంలో కృతకృత్యమయ్యిందనే చెప్పాలి. అందుకే ఇరాన్‌పై దాడి ద్వారా అమెరికా సాధించింది సున్నాయే కాక, ఈ యుద్ధంలో విజేత ఇరాన్ అనే చెప్పాలి. ఈ క్రమంలో తటస్థంగా ఉండాలని భావించిన దేశాలు కూడా ఇప్పుడు యుద్ధంలో ఇరుక్కుపోయే పరిస్థితి ఏర్పడింది. ఇంధన సరఫరా గొలుసులకు కేంద్రమైన పశ్చిమాసియా మొదటి నుంచీ అగ్రరాజ్యాల పోటీకి వేదికగా ఉంది. రష్యా, చైనాలకు ఇరాన్‌తో వ్యూహాత్మక సంబంధాలున్నాయి. అవి నేరుగా జోక్యం చేసుకోకున్నా- దౌత్య, ఆర్థిక మద్దతుతో ప్రభావితం చేస్తున్నాయి.

## గ్యాస్ సరఫరాపై భయాందోళనకు గురి కావొద్దు

గందరగోళం చెందుతున్న దృష్టా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు.సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు. ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72శాతం బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలకు,విద్యాసంస్థలకు,వృద్దాశ్రమలకు,ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్టిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు. అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు.

## రైతుల కోసం అనేక కార్యక్రమాలు అమలు

**(మొదటి పేజీ తరువాయి)**

సూరంపల్లిలో అన్నదాత సుఖీభవ, పీఎం సుఖీభవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని.. రైతుల ఖాతాల్లోకి ఈ పథకానికి సంబంధించిన నిధులు విడుదల చేశారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. రైతులు సైతం టెక్నాలజీ అందిపుచ్చుకుంటున్నారన్నారు. రైతుల కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. పంటలకు సమయానికి సాగునీరు ఇస్తున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని కృష్ణా జలాలతో కలిపామని సీఎం చంద్రబాబు వివరించారు. ప్రధాని మోదీ అసోంలో ఉండి దేశంలోని రైతులందరి ఖాతాల్లో నగదు వేశారని.. ఇది టెక్నాలజీకి ఉండే మహిమ అని వివరించారు. అదే సమయంలో కేంద్రం ఇవ్వాల్సిన నగదు అక్కడ విడుదల చేస్తే.. మనం ఇక్కడ విడుదల చేశామని సీఎం చెప్పారు. అవన్నీ మీ ఖాతాల్లో ఇప్పుడు పరిశీలించుకునే పరిస్థితికి వచ్చిందంటే.. టెక్నాలజీ ఏ విధంగా పని చేస్తుందో మీరందరూ గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రోజు ఎన్నికల ముందు తాను, పవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా తిరిగి మళ్ళీ రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయడంతోపాటు రైతుల్ని పూర్తిగా ఆదుకుంటామని మాట ఇచ్చామని చెప్పారు. అందుకే సూపర్ సిక్స్ పథకాలతోపాటు ఇంకొన్ని సంక్షేమ కార్యక్రమాలు హామీ ఇచ్చామని పేర్కొన్నారు. ఆ తర్వాత బీజేపీ కూడా కలిసి ఎన్డీఏ కూటమిగా ఏర్పాటయ్యామని సీఎం చంద్రబాబు వివరించారు. గడిచిన ప్రభుత్వం ఏ విధంగా దగా చేసిందనే విషయాలు కూడా మనం ఎప్పటికప్పుడు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. ?ఈ రోజు మూడో విడతలో 46,85000 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ. 6 వేలు డిపాజిట్ చేస్తున్నామని తెలిపారు. అటు కేంద్రం కానీ.. ఇటు రాష్ట్రం కానీ కలిపి మొత్తం రూ. 20 వేల అందిస్తున్నామన్నారు. ఈ విషయం రైతులందరూ గుర్తు పెట్టుకోవాలని సూచించారు.

# మొల్లమాంబకు నివాళులు అర్పించిన కుమ్మరి సంఘం..





**ఆలేరు, మార్చి 13 ప్రభాత సూర్య:** ఆలేరు మండల కేంద్రంలో ప్రముఖ తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను కుమ్మరి సంఘం ఆధ్యర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలేరు మండల అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొని స్థానిక బస్టాండ్ ముందు మొల్లమాంబ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆమె తెలుగు సాహిత్యానికి అందించిన విశేష సేవలను స్మరించుకుంటూ ఆమె రచనలు,సామాజిక ఆలోచనలను కొనియాడారు.మొల్లమాంబ తెలుగు భాషాభివృద్ధికి చేసిన కృషి నేటి తరం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.అనంతరం ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.రోగుల ఆరోగ్యం మెరుగు పడాలని ఆకాంక్షిస్తూ సంఘం సభ్యులు వారికి ధైర్యం చెప్పి పరామర్శించారు.ఈ సేవా కార్యక్రమం పట్ల స్థానిక ప్రజలు ప్రశంసలు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన గంగాధరి సుధీర్ కుమార్. సమాజ సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరి పరమేశ్వర్,జిల్లా మీడియా విభాగం అధ్యక్షులు గంగదారి శ్రావణ్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శి జీవిలకపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు శనిగరం హరీష్,కొరుటూరి బిక్షపతి,గంగాధరి ఇస్తారి,కొరుటూరి బాలరాజు,గంగాధరి సత్తయ్య, కొరుటూరి నరసింహులు,కట్కూరి సిద్ధులు, గంగాధరి సాయికిరణ్,తాడూరి భాస్కర్,కొరుటూరి ఉపేందర్, గంగాధరి మహేందర్,గ్రామ అధ్యక్షులు గంగాధరి పరమేష్,శనిగరం రవీందర్,తాడూరి గణేష్, నిడిగొండ ఆంజనేయులు,గంగాధరి శ్రీనివాస్,కట్కూరి బాలస్వామి ,కొరుటూరి శ్రీనివాస్,కట్కూరి రవి,తేరాల సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా యం.డి. ముజీబ్ నియామకం..



**ఆలేరు మార్చి 13 ప్రభాత సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం మునిపంపుల గ్రామానికి చెందిన యం.డి. ముజీబ్ కు రాష్ట్రస్థాయిలో కీలక పదవి దక్కింది.ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర ఐఎన్టియుసి (×చీఖజ) జనరల్ బాడీ మీటింగ్ లో ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆయన నియమితులయ్యారు. ప్రస్తుతం ముజీబ్ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (నాబా)లో ఉద్యోగిగా కొనసాగుతూనే, కార్మిక సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా కార్మిక సంఘం బలోపేతానికి, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆయన చేస్తున్న సేవలను గుర్తించిన అధిష్టానం ఈ బాధ్యతను అప్పగించింది. ఈ సందర్భంగా ముజీబ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ గౌరవప్రదమైన బాధ్యతను అప్పగించిన ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి. సంజీవరెడ్డి కి రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఆర్.డి. చంద్రశేఖర్ కి, అధిల్ షరీఫ్ కి, మరియు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ యం.బి. విజయకుమార్ యాదవ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఐఎన్టియుసి బలోపేతానికి, కార్మికుల హక్కుల పరిరక్షణకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నూతనంగా నియమితులైన ముజీబ్ కు పలువురు కార్మిక నాయకులు అభినందనలు తెలియజేస్తున్నారు.

# ఇండ్లను రెగ్యులరైజ్ చేయాలి..





## మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత...

**ఆలేరు మార్చి 13 ప్రభాత సూర్య.:** ఆలేరు మున్సిపల్ పరిధిలో గల బీసీ కాలనీ,సిల్క్ నగర్ కాలనీలలో గల 547 ఇళ్ళ ను నిషేధిత జాబితాలో చేర్చి నిరుపేద కుటుంబాలను ఇబ్బంది పెడుతున్న విధానాలకు నిరసనగా శుక్రవారం రోజున ఆలేరు తహసిల్దార్ కార్యాలయం ముందు బిఆర్ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొని గత బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ప్రభుత్వ భూమి ఇండ్లు కట్టుకున్న పేదలకు సర్వహక్కులను కల్పించామని అన్నారు. పట్టణంలో 547 ఇండ్లు నిషేధిత జాబితాలో పెట్టి పేదల జీవితాలతో ఆటలాడుకుంటుంటే ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాటలు చెప్పుకొని కాలం వెళ్లదీసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ పేదలకు వారి ఇండ్లకు కనీసం హక్కు లేకుండా చేస్తున్నారని అన్నారు.ఏదైనా ఆరోగ్య సమస్య,ఇంట్లో ఆడపిల్లల పెళ్లిలకు అవసరం నిమిత్తం ఇండ్లు విక్రయించడమో,బ్యాంకులో తాకట్టు పెట్టి రుణం తీసుకునే వీలు లేకుండా చేస్తున్నారని అన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆస్తులను జప్తు చేసుకొని ధనికులకు కట్టెపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.ఆలేరులో నిరుపేదల ఇండ్ల జోలికి వస్తే అగ్నిగుండంగా మారుతుందని హెచ్చరించారు.బాధితుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఇప్పటికైనా నిషేధిత జాబితాలో ఉన్న ఇళ్లను రెగ్యులరైజ్ చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.అనంతరం బాధితులతో తహశీల్దార్ ఆంజనేయులు కు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్,మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ కౌన్సిలర్స్ పాకాల మౌనిక హరీష్, యాట శివ,మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, శ్రీనివాసపురం సర్పంచ్ శోభన్ బాబు, నాయకులు కందుల శంకర్, ఆడెపు బాలస్వామి, మొరిగాడి వెంకటేష్, గ్యాదపాక నాగరాజు, బేతి రాములు, పాశికంటి శ్రీనివాస్, పోరెడ్డి శ్రీనివాస్, ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి, కర్రే అశోక్, జెల్లి నరసింహులు, రామ్ నర్సయ్య, ఎండి గోరేమియా, గట్టు రాజు, ఎండి జమాల్, బన్నీ, ఎండి పాయెజ్ మరియు బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# నిపుణులైన డాక్టర్లతో ఉచిత వైద్య శిబిరం





**మిర్యాలగూడ , మార్చి 13:- (ప్రభాత సూర్య) :** ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామపంచాయతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నిపుణ డాక్టర్లతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ఆలగడప గ్రామ బాధ్యుడు ఇంద్రపల్లి శ్రీను ప్రారంభించారు. శిబిరంలో భాగంగా ఆరుగురు స్పెషలిస్టులు కేంద్రంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యరోగ్య శాఖాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ పరిశీలించారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ నల్గొండ, నోడల్ ఆఫీసర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓలు డాక్టర్ వేణుగోపాల్, మిర్యాలగూడ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ దీపా, ఆలగడప కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్కె.మొయిూద్, సిబ్బంది పాల్గొన్నారు.

# రంజాన్ పండుగను ముస్లిం సోదరులు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

### ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంత్ రావు



**కుత్బుల్లాపూర్, మార్చి 13 (ప్రభాత సూర్య):** రంజాన్ పండుగను ముస్లిం సోదరులు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మల్కాజ్ గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంత్ రావు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ లో రంజాన్ పండుగ సందర్భంగా ముద్దపురం శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్.ఆర్ ప్యాలెస్ లో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మైనంపల్లి హనుమంతరావు హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు ఏర్పాటుచేసిన విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంత్ రావు మాట్లాడుతూ రంజాన్ పండుగ ఉత్సవాన్ని ముస్లిం సోదరులు ప్రజలలో మమేకమై పండుగను జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, వెంకటేశ్వర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందుల శివకుమార్, ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రఘు గౌడ్, కోశాధికారి శంకర్రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్పీ పరశురాం, పంతం వెంకటేశ్వర్లు పటేల్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు ఉపాధ్యాయులు అయినవేళ

### గౌతమ్ మోడల్ స్కూల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



**మాడుగులపల్లి ప్రభాత సూర్య (మార్చి 13) ప్రతినిధి :** మాడుగులపల్లి మండలంలోని ఆగమోత్కూర్ గ్రామం గౌతమ్ మోడల్ స్కూల్లో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహిం చడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా కరస్పాండెంట్ శిరీష, చైర్మన్ రమేష్ రెడ్డి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ మహేశ్వరి మాట్లాడుతూ మా పాఠశాలలో అన్ని సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో వైభవంగా జరుపుకుంటాం అని, విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు , క్రీడలు వంటివి నేర్పుతు న్నామని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యా యులు అయినవేళ ఎమ్మెల్యే కలెక్టర్ డాక్టర్ గా విద్యార్థులు వారి విధులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత, స్వప్న ,రష్మిక ,ప్రమీల, సనా విద్యార్థులు పాల్గొన్నారు



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి నిరసన సెగ

### అధికారుల తీరుపై స్థానికుల అసహనం

**కుత్బుల్లాపూర్, మార్చి 13 (ప్రభాత సూర్య):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పార్క్‌లో శుక్రవారం నిర్వహించిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో అధికారులకు స్థానికుల నుంచి తీవ్ర నిరసన ఎదురైంది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ఈ సదస్సులో అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ప్రజలు నిరసన వ్యక్తం చేశారు.సమావేశంలో మున్సిపల్ సిబ్బంది దోమల నివారణ, తీసుకుంటున్న చర్యల గురించి వివరిస్తుండగా.. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులు దారుణంగా ఉన్నాయని స్థానికులు వారి ప్రసంగాన్ని అడ్డుకున్నారు. గత కొంతకాలంగా దోమల బెడదతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని, అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా కనీస చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. మాటలు చెప్పడం తప్ప ఆచరణలో శూన్యమని అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దీనితో పాటు, రోడ్లపై ఇష్టానుసారంగా సాగుతున్న వ్యాపారాల వల్ల ట్రాఫిక్ మరియు ఇతర ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వెంటనే వాటిని క్రమబద్ధీకరించాలని ప్రజలు అధికారులను డిమాండ్ చేశారు. స్థానికుల ఆందోళనతో స్పందించిన డిప్యూటీ కమిషనర్ జోక్యం చేసుకున్నారు. ఇకపై కాలనీల్లో దోమల నివారణకు పక్కాగా చర్యలు తీసుకుంటామని, అలాగే ప్రజలు దృష్టికి తెచ్చిన ఇతర సమస్యల పరిష్కారానికి వేగంగా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.





## రజకులను ఎస్సీలుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరిన గోపి రజక

### 18 రాష్ట్రాల్లో ఎస్సీలు,11 రాష్ట్రాల్లో ఓబీసీలా?

**వికారాబాద్, మార్చి 13(ప్రభాత సూర్య ):** దేశవ్యాప్తంగా ఒకే కులవృత్తి చేసే ఏకైక కులం రజకులని అలాంటి కులానికి భిన్న రిజర్వేషన్లు తగదని గోపి రజక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లా నందిగామలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మండల అధ్యక్షులు చాకలి మొగులప్ప అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన ముఖ్యనాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకుని 56/84 ఆర్డినెన్స్ ను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని 26 డిసెంబర్ 2016 లో రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఎస్సీ అంశాన్ని లేవనెత్తారు కాబట్టి వారే ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు కాబట్టి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరిన గోపి రజక. ఎస్సీ రిజర్వేషన్ చేత ఉత్తర భారతదేశంలో ఏ విధంగానైతే అభివృద్ధి చెందుతున్నారో మిగత 11 రాష్ట్రాలకు ఎస్సీ జాబితాలో చేర్చి అభివృద్ధికి పునాదులు వేయాలని , రజకుల జీవితాల్లో ఆనందాన్ని నింపాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ముఖ్యనాయకుల సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, చంద్రప్ప,బుగ్గప్ప,బీమప్ప,రవి తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై దాడి ఇద్దరు పట్టుపడగా ఆరుగురు పరారు



**మాడుగుల పల్లి ప్రభాత సూర్య (మర్చి 13)ప్రతినిధి :** మాడుగుల పల్లి మండలం ఆగ మోత్కూర్ గ్రామ శివారులో గురువారం మధ్య రాత్రి సమయంలో కొంతమంది పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు వెల్లి రైడ్ చేయగా అందులో ఇద్దరు వ్యక్తులు పట్టుబడగా మిగతా ఆరు గురు పారిపోయినారు. మాడుగులపల్లి ఎస్సై కృష్ణయ్య తెలిపారు కేసు నమోదైన వారి పేర్లు వరుసగా .పిల్లల మధు జానయ్య, అవిరెండ్ల సుదర్శన్ బంటు సైదులు బొడ్డు శ్రీను కంకణాల రవి , గూడపూరి మనోజ్ , నక్క శంకర్ మరియు వల్లపు దాసు పవన్ (మోశయ్య). పేకాట స్థాలం లో 2000 రూపాయలు ఒక స్కూటీ మరియు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని పేకాటలో పాల్గొన్న 8 మంది వ్యక్తుల పైన కేసు నమోదు చేయడం జరిగింది. ఎస్సై కృష్ణయ్య తెలిపారు.

## విద్యార్థులకు పదవ తరగతి తొలి మెట్టు

### పది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత...

### ఏసీపీ పి.మధుసూదన్ రెడ్డి

### మండల విద్యాధికారి ఈ. గురువారావు



**చౌటుప్పల్.మార్చి 13. ప్రభాత సూర్య:** పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దని, ప్రశాంతతతో పరీక్షకు హాజరు కావాలని చౌటుప్పల్ ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ విద్యాలయం, అంకిరెడ్డి గూడెం మైనార్టీ గురుకుల పాఠశాల, అంకిరెడ్డి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఓరగంటి ఎట్టయ్య అంజమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి కుమారుడు వరగంటి శ్రీనివాస్ గౌడ్ సమకూర్చిన 300 పరీక్ష ప్యాడ్లు, పెన్నులను ఏసీపీ మధుసూదన్ రెడ్డి, మండల విద్యాధికారి ఈ గురువారావుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... పదవ తరగతి ప్రతి విద్యార్థికి తొలిమెట్టు అని తెలిపారు. ఉన్నత శిఖరాలు అధిరోహించిన ప్రతి వ్యక్తి ప్రభుత్వ పాఠశాలలోనే చదివాడని అన్నారు. విద్య పేదరికానికి అడ్డు కాదని చెప్పారు.విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా, ఇష్టంతో చదివి ఉత్తీర్ణులు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్, కౌన్సిలర్లు బత్తుల వాణి విప్లవ గౌడ్, బద్రి గాలయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవాని, బాలకృష్ణ, శివ జ్యోతి, నాయకులు తూర్పునూరి రవి గౌడ్, బొమ్మిరెడ్డి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వేసవిలో సాగు తాగునీటి కొరత లేకుండా అధికారులు చూడాలి

## జిల్లాలోని తాగు సాగునీరు ఎల్పిజి గ్యాస్ సరఫరా విషయాలపై వివరాలు సేకరణ






**మిర్యాలగూడ మార్చి 13:-( ప్రభాత సూర్య):** వేసవిలో తాగు, సాగునీటి కొరత లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ శేఖర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇరిగేషన్, వ్యవసాయ, పౌరసరఫరాల అధికారులతో సాగు, తాగునీరు, ఎల్పిజి గ్యాస్ సరఫరా తదితర విషయాల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మిర్యాలగూడలో నిర్వహించిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ లో వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో ఇదే విషయమై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నల్గొండ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు, తాగునీటి రిజర్వాయర్లు, తదితర వివరాలన్నింటిని ఇంజనీరింగ్ అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ వేసవిలో తాగునీటికీ అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ముఖ్యంగా గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జూన్ చివరి వరకు ప్రజలకు ఆయా రిజర్వాయర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేసేందుకు అవసరమైనంత నీటిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ముఖ్యంగా ఉదయ సముద్రం ద్వారా నల్గొండ పట్టణానికి, చుట్టుపక్కల గ్రామాలకు తాగునీటిని సరఫరా చేసేందుకు అవసరమయ్యే నీటిని నిలువ ఉంచాలని చెప్పారు. ఇదే సమయంలో ఉదయ సముద్రం కింద సాగవుతున్న పంటల పరిస్థితిలను ఎప్పటి వరకు సాగునీరు అవసరం ఉందో క్షేత్రస్థాయిలో ఇరిగేషన్, రెవెన్యూ, వ్యవసాయ అధికారులు సంయుక్తంగా తనిఖీ చేసి నివేదిక సమర్పించాలన్నారు. సాధ్యమైనంత త్వరగా రైతులు ప్రస్తుత పంటలను కోసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఎట్టి పరిస్థితులలో తాగునీటి సమస్య ఏర్పడకుండా చూడాలని, ఆ విధంగా ప్రణాళిక రూపొందించాలని, సాగర్, ఇతర ప్రాజెక్టుల ద్వారా వచ్చే సాగునీరు, తాగునీటి రిజర్వాయర్లను ఎప్పటికప్పుడు సమీక్షించి తనకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అలాగే మిర్యాలగూడ పట్టణానికి తాగునీరిచ్చే నాగార్జునసాగర్ ప్రాజెక్టు టేల్ ఎండ్ ను సందర్శించి ఇరిగేషన్, తాగునీటి అధికారులతో సందర్శించి నివేదిక ఇవ్వాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ను కోరారు. ఆయా ప్రాజెక్టుల కింద ఎక్కడైనా భూ సేకరణకు సంబంధించి సమస్య ఉంటే పరిష్కరించాలని ,అలాగే పేమెంట్ లకు సంబంధించిన వివరాలను సైతం సమర్పించాలని ఆదేశించారు. ఆయా ప్రాజెక్టుల కింద భూసేకరణకు గుర్తించిన భూములకు సంబంధించి వెంటనే సరిహద్దులను ఏర్పాటు చేయాలని, పెగ్ మార్కింగ్ లేదా కందకాలు తవ్వడం వంటివి చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అంతకుముందు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్పీజీ గ్యాస్ సరఫరా ప్రస్తుత పంటపొలాలకు సాగు నీరు, రబీ సీజన్లో చేపట్టే ధాన్యం సేకరణపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్లు అధికారులు ఎక్కడ సాగునీరు, విద్యుత్ కొరత కారణంగా పంటలు ఎండిపోకుండా చూడాలని, ఈనెలాఖరు వరకు అత్యంత అప్రమత్తంగా ఉండి పంటలను కాపాడాలని, ప్రతి రెండు, మూడు రోజులకు ఒకసారి ఆయా ప్రాజెక్టుల కింద ఇంజనీర్లు, వ్యవసాయ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని పరిస్థితులను సమీక్షించాలని చెప్పారు. ఇరిగేషన్ అధికారులు లస్కర్లతో మొదలుకొని అందరు అందుబాటులో ఉండాలని, విషయాన్ని సీరియస్ గా తీసుకోవాలని, వ్యవసాయం, నీటిపారుదల, విద్యుత్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. సాగునీరు లేని కారణంగా ఎక్కడ పంటలు ఎండిపోయాయన్న అపవాదు రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన తేల్చి చెప్పారు. ఎల్పిజి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావద్దని, గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతో కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు. ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72 శాతం బుకింగ్స్ జరుగుతున్నాయని, అయితే గృహ వినియోగదారులతో పాటు, ఆసుపత్రిలకు, విద్యాసంస్థలకు,వృద్ధాశ్రమలకు, ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 810 ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు. అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు. తాజాగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలవ చేయడం, అక్రమంగా మళ్లించడం బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడంవంటి చర్యలకు పాల్పడినందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు. ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు, ఎస్పిలు, పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు,సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్పిజి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు. అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని, గృహ వినియోగదారులకు సరిపడా గ్యాస్ సరఫరా చేస్తామని,ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ తోటల సాగు పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆయా జిల్లాలకు ఇచ్చిన లక్ష్యాలను సాధించాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి ఈ అంశంపై సమీక్షించి నిర్దేశించిన లక్ష్యాలు సాధించేలా చూడాలని కోరారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, ఇరిగేషన్, వ్యవసాయ, రెవెన్యూ, పౌరసరఫరాలు తదితర శాఖల అధికారులు ఉన్నారు.

# బాధితుల ఇండ్లను నిషేధిత జాబితా నుండి తొలగించాలి





అసెంబ్లీ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్...

ఆలేరు మార్చి 13 ప్రభాత సూర్య: ఇండ్లను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ యాక్ట్? 1977 సెక్షన్.22 ఏ తీసుకురావడానికి నిరసిస్తూ శుక్రవారం రోజున ఆలేరు తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి అసెంబ్లీ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వాలు కేవలం ప్లాటు మాత్రమే కేటాయించడం జరిగింది కానీ వాటిలో ప్రజలు కష్టార్జితంతో ఇండ్లు నిర్మించుకోవడం జరిగిందని వారు ఆరోగ్యరీత్యా, పిల్లల వివాహాల కొరకు మరియు పై చదువుల కొరకు అమ్ముకుని జీవనం సాగించేవారు కానీ రిజిస్ట్రేషన్ యాక్ట్? 1977 సెక్షన్ 22 జీ ప్రకారం అట్టి ఇండ్లను నిషేధ జాబితాలు పెట్టడం జరిగిందని దీనివలన రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆలేరులో బీసీ కాలనీలో, సిల్క్ నగర్ కాలనీలో ఈ చట్టం కింద గుర్తించబడినటువంటి సుమారు 547 ఏళ్లని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ బాధిత కుటుంబాలతో భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఇందిరమ్మ రాజ్యం పేదల రాజ్యం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం 22 ఏ అక్ట్ ద్వారా ప్రజలు మరింత ఇబ్బంది గురి చేస్తుందని వెంటనే ఇట్టి ఇండ్లు అన్నిటిని రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఇట్టి ఇండ్లను ప్రభుత్వం కూల్చదు అని చెబుతున్నప్పటికీ కూడా గత వారం రోజుల క్రితం ఖమ్మంలో ఎటువంటి ఇంటిమేషన్ లేకుండా కోర్టుకు పోయే అవకాశం లేకుండా శని ఆదివారం రోజుల్లో కూచివేతలు చేసి పాపాన్ని మూట కట్టుకున్నారని అన్నారు. ఎమ్మెల్యే ఇప్పటికైనా మాయమాటలు చెప్పడం ఆపాలని సబ్ రిజిస్టర్ ఆఫీస్ దగ్గరికి వచ్చి ఇవన్నీ రిజిస్టర్ చేయించాలని బెషరతుగా ఇట్టి ఇండ్లని రెగ్యులరైజ్ చేసి క్రయవిక్రయాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్, బిజెపి కౌన్సిలర్ పాశికంటి సంపత్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిడీకారి కృష్ణ, జిల్లా కౌన్సిలర్ మెంబర్ వడ్డేమాన్ నరేందర్, కంతుల శంకర్, బడుగు జాంగిర్ , ఎలగందుల రమేష్, తోట మల్లయ్య, యెలగల శ్రీనివాస్, బైరి మహేందర్, కళ్లెం రాజు, భోగ శ్రీనివాస్, స్వామి, ఆనంద్ బాధితుల కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులందరికీ హార్దిక శుభాభివందనాలు తెలియజేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్



**మాడుగుల పల్లి ప్రభాత సూర్య (మర్చి 13)ప్రతినిధి :** మార్చి 14 నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులందరికీ హార్థిక శుభాకాంక్షలను బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్ తెలియజేశారు.పరీక్ష రాసే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలు రాయాలన్నారు.పరీక్షలు విజయవంతంగా రాసి మీరంతా అత్యుత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనసారా కోరుకుంటున్నాను.

# ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## జిల్లాలో ఎల్పిజి సిలిండర్ల గ్యాస్ కొరత లేదు: జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్






**మిర్యాలగూడ మార్చి 13:-( ప్రభాత సూర్య):** నూతన ప్రజాప్రతినిధులు గ్రామాలలో పర్యటించి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం టీఎన్ఆర్ గార్డెన్స్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజులపాటు నిర్వహించవలసిన కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం రూపొందించి పది ప్రధాన అంశాలను తీసుకొని వాటిపై అవగాహనతో పాటు, సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే కాకుండా, ఇప్పటివరకు ప్రభుత్వం సాధించిన అభివృద్ధిపై ప్రజలకు తెలియజేసేందుకు చేపట్టడం జరిగిందని ఆయన వెల్లడించారు. ఇందులో భాగంగా మార్చి 6 నుండి 15 వరకు అన్ని గ్రామాలు, పట్టణాలు, కార్యాలయాలలో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టేందుకు నిర్దేశించామన్నారు. అంతేకాక అన్ని ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కారం చేపట్టినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు గ్రామాలలో పర్యటిస్తే సమస్యలు తెలుస్తాయని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీడీఓలు గ్రామాల వారీగా ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితాను రూపొందించి ఏప్రిల్ 2 న నిర్వహించనున్న గ్రామసభలలో వాటిని చదివి వినిపించాలని, అదేవిధంగా ప్రభుత్వం అమలుచేసే అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలను గ్రామసభలలో, మున్సిపల్ ప్రాంతాలలో చర్చించాలన్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల ను పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని, ఎల్ -3 నుండి ఎల్- 1 కు వచ్చిన కొన్ని ఇండ్ల సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తున్నామని , ఉగాది నాటికి సామూహిక ఇందిరమ్మ గృహప్రవేశాలను చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెల 14 నుండి జరిగే ఎస్ఎస్సి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశామని, జిల్లా వ్యాప్తంగా విద్యార్థులందరూ 10వ తరగతి పరీక్షలలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలన్నా రు.పశ్చిమాషియా యుద్ధ నేపథ్యంలో నెలకొన్న ఎల్పీజీ గ్యాస్ కొరతపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డొమెస్టిక్ సిలిండర్ల కు ఎలాంటి కొరత లేదని, వాణిజ్యపరమైన సిలిండర్లకు మాత్రమే కొరత ఉందని అందువల్ల ప్రజలు అపోహలను నమ్మవద్దని, దళారీల మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఎల్పిజి గ్యాస్ సరఫరా విషయమై గురువారమే ఎల్పిజి గ్యాస్ ఏజెన్సీలతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని, జిల్లాలో డొమెస్టిక్ ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లను అక్రమంగా కమర్షియల్ కు వాడిన 16 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ ఉద్దేశాలు, మార్గదర్శకత్వాన్ని నెరవేర్చే విధంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో ప్రతి ఒక్కరూ పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. సమావేశానికి అధ్యక్షత వహించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులందరు కలిసికట్టుగా పనిచేసి మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు నిలపాలన్నారు. మిర్యాలగూడ వాణిజ్యపరంగా ముందున్నప్పటికీ అనేక మంది పేదవారున్నారని, వారికి విద్య, వైద్యా రంగానికి పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. వచ్చే వానకాలం సీజన్లో యూరియా మండలాల వారీగా కాకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వారిగా రైతులకు కేటాయించాలని, వైటిపిఎస్ కు సంబంధించిన సిఎస్ఆర్ నిధులను అభివృద్ధి పనులకు మంజూరు చేయాలన్నా రు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన– ప్రగతి ప్రణాళికలో భాగంగా నూతన ప్రజాప్రతినిధులు గ్రామాలు, మండలాలలో పర్యటించి సమస్యలు గుర్తించి పరిష్కరించా లని, అంతేకాక సమస్యల పరిష్కారానికి అవసరమయ్యే నిధుల అంచనాలను రూపొందించి సమర్పించాలని, అందరూ కలిసికట్టుగా పనిచేస్తే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు .ప్రజాభివృద్ధే అందరి లక్ష్యం కావాలని, నియోజకవర్గంలో తాగునీరు, విద్యుత్తు సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అందరికీ విద్య, వైద్యం అందుబాటులో ఉంచడమే తమ లక్ష్యమని, ప్రజా సంక్షేమాన్ని బాధ్యతగా తీసుకోవాలని, రాజకీయాల కతీతంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రాబోయే రోజుల్లో మిర్యాలగూడ పట్టణంలో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం, ప్రస్తుత ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిన స్థాయి పెంచడం అదనపు భవన, రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, తాగునీటి సమస్యల పరిష్కారం, రింగ్రోడ్డు ఏర్పాటు, విద్య, వైద్యానికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం వంటి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ మాట్లాడుతూ పేదల సొంతింటి కల నెరవేరుస్తున్నామని ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతున్నదని, పేదలు, అట్టడుగు వర్గాల అభివృద్ధికి తమ ప్రభుత్వం గతం నుండి ఎన్నో సంస్కరణలు తెచ్చిందన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ప్రభుత్వ ప్రాధాన్య అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ప్రజా ప్రతినిధులకు వివరించారు. సమావేశంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, జిల్లా పరిషత్ సిఇఓ ప్రేంకరణ్ రెడ్డి, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ పి.శ్రీనివాస్, డిఆర్డిఓ వై. శేఖర్ రెడ్డి, డిఎస్పి కె.రాజశేఖర్ రాజు, మున్సిపల్ చైర్మన్ చిలుకూరు సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, కమిషనర్ జి.శ్రీనివాస్, డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్, డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## కవయిత్రి మొల్ల జీవితం ఆదర్శప్రాయం

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 13(ప్రభాత సూర్య ):** కవయిత్రి మొల్లమాంబ జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని సంస్థాన్ నారాయణపురం కుమ్మరి సంఘం అధ్యక్షుడు సిలివేరు నర్సింహా అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో మొల్ల జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మొల్ల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుమ్మరి సంఘం నాయకులు మాట్లాడుతూ... ఇలాంటి విద్యాబుద్ధులు నేరువకుండానే కవయిత్రి మొల్ల తెలుగులోకి రామాయణాన్ని అనువదించడం గొప్ప విషయం అన్నారు. పట్టుదల ఉంటే ఎలాంటి పని అయినా చేయవచ్చని మొల్ల నిరూపించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం నాయకులు చిలివేరు వెంకటేష్, సిలివేరు సైదులు, కేహెచ్పిఎస్ వ్యవస్థాపకులు చిలివేరు అంజయ్య,తెలంగాణ బిక్షం,లారీ బిక్షం,శంకర్, అంజయ్య,సంజీవ, బిక్షమయ్య, సోమయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీ శే బద్దుల అరవింద్ జ్ఞాపకార్థం

### పదవ తరగతి విద్యార్థినిలకు ఎగ్జామినేషన్ కిట్స్ పంపిణీ



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 13(ప్రభాత సూర్య):** క్రీ శే బద్దుల అరవింద్ జ్ఞాపకార్థం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినిలకు ఎగ్జామినేషన్ కిట్స్ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అరవింద్ మిత్రులు తపస్య కామర్స్ అకాడమీ ప్రొఫెసర్ సుధీర్, రాజు, శివప్రసాద్ పాఠశాల ఉపాధ్యాయునిలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు లో ఆర్టిఏ అధికారులు స్పెషల్ డ్రైవ్..



**ఆలేరు మార్చి 13 ప్రభాత సూర్య:** ఆలేరు పట్టణంలో ఆర్టీఏ అధికారులు స్పెషల్ డ్రైవ్ చాలా రోజుల నిర్వహించారు.జిల్లా రవాణా అధికారి సాయి కృష్ణ ఆదేశాల మేరకు ఈ తనికీలు నిర్వహించినట్లు తెలిపారు. టాక్స్ చెల్లించని,ఫిట్నెస్ లేని,ఇన్సూరెన్స్ లేని 5 ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఆర్టీఏ అధికారులు వెల్లడించారు.నిబంధనలకు వ్యతిరేకంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ తనికీలలో అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు శ్రీ హర్షవర్ధన్ రెడ్డి,ప్రణీత్ రెడ్డి,హోం గార్డ్ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం గ్యాస్ సిలిండర్ ధర,బుకింగ్ 25 రోజులకు పెంచడం సబబు కాదు

### వర్కింగ్ ప్రెసిడెంట్ ముదికొండ శ్రీకాంత్..



**ఆలేరు మార్చి 13 ప్రభాత సూర్య :** కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ కొరత లేదంటూనే బుకింగ్ మాత్రం జరగడం లేదని, ధర సిలిండర్ కు రూ. 68లు దారుణమని సామాన్యుల పరిస్థితి ఏం కావాలని వర్కింగ్ ప్రెసిడెంట్ ముదికొండ శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభాత సూర్య విలేఖరితో మాట్లాడుతూ ఇరాన్ -ఇజ్రాయెల్ యుద్ధం భారత దేశం ప్రభావం లేదంటూనే గ్యాస్ బుకింగ్ కు అవకాశం కల్పించడం లేదని ఆరోపించారు. అదేవిధంగా గతంలో 21 రోజులకు బుకింగ్ చేసుకునే అవకాశం ఉండగా 25 రోజులకు పెంచారని విమర్శించారు. మహిళలు కట్టెల పొయ్యితో కళ్లు పోగొట్టుకుంటున్నారని గ్యాస్ వాడాలని అలవాటు చేసి నేడు ఆంక్షలు పెట్టడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. పెంచిన ధర తగ్గించాలని, ఏది ఏమైనా సామాన్యులకు వంట గ్యాస్ సిలిండర్ అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు.




## నిరుపేదలకు అండగా లైఫ్ లైన్ ఫౌండేషన్

### రంజాన్ రేషన్ కిట్ల పంపిణీ

**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి):** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరంలోని నిరుపేద కుటుంబాలకు లైఫ్ లైన్ ఫౌండేషన్ తమ ఉదారతను చాటుకుంది. నగరంలోని 14వ డివిజన్ పరిధిలో ఉన్న గొల్లగూడెం మరియు రాజన్నపేట కాలనీలలో నివసిస్తున్న నిరుపేదలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ రేషన్ కిట్లను పంపిణీ చేశారు.?ఈ సందర్భంగా లైఫ్ లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు షేక్ జానీమియా మాట్లాడుతూ పండుగ వేళ ఏ పేదవాడు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో తమ సంస్థ సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడం తమ బాధ్యతని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వాలంటీర్లు షేక్ నజీరుద్దీన్ షేక్ గౌస్ మియా షేక్ నజీర్ షేక్ కన్నం సాహెబ్ షేక్ చిన్న జానీ మియా షేక్ షరీఫ్ ఇమామ్ మదర్ సాహెబ్ జానిమియా ఇమ్రాన్ తదితరులు పాల్గొని పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించారు. తమకు రేషన్ కిట్లు అందజేసినందుకు కాలనీ వాసులు ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా శిల్పా బృందావన్‌లో శ్రీ కోదండ రామ స్వామి వారి వార్షికోత్సవం

### ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, మార్చి 13 (ప్రభాత సూర్య) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని శిల్పా బృందావన్ కాలనీలో వెలసిన శ్రీ కోదండరామ స్వామి వారి వార్షికోత్సవాన్ని శేర్లింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎర్రబెల్లి సతీష్ రావు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ శ్రీ కోదండరామస్వామి దయవల్ల ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆ భగవంతుని వేడుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రుడయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, తూమ్ శ్రావణ్ కుమార్, భక్తులు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి వార్షికోత్సవని విజయవంతం చేశారు.



## ఎస్బిఐ ఏటీఎం డిపాజిట్ మిషన్ దొరికిన డబ్బును తిరిగి బ్యాంకు సిబ్బంది అందజేసిన యువకుడు

**మిర్యాలగూడ మార్చి 13:- (ప్రభాత సూర్య):** మిర్యాలగూడ పట్టణంలోని మెయిన్ బ్రాంచ్ ఎటీఎం డిపాజిట్ మిషన్ అవుట్ లెట్ లో పదివేల రూపాయలను గమనించి వాటిని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మిర్యాలగూడ మెయిన్ బ్రాంచ్ డిప్యూటీ మేనేజర్ జి.నరేందర్ కు అప్పగించి నిజాయితీ చాటుకున్న విషయం నేడిక్కడ వెలుగులోకి వచ్చింది. నిన్న రాత్రి 9 గంటల ప్రాంతంలో ఎస్బిఐ డిపాజిట్ ఎటీఎంలో పదివేల రూపాయలను డిపాజిట్ చెయ్యగా డిపాజిట్ కాకపోవడంతో అక్కడ ఉన్న సెక్యూరిటీ సిబ్బందికి తెలపగా, ఆన్లైన్ సేవలు సరిగ్గా లేకపోవడంతో తిరిగి ఖాతాలో డబ్బు వస్తాయని లేకుంటే ఉదయం బ్యాంకుకు రావాలని తెలుపగా వెళ్లిపోవడంతో, తర్వాత ఏటీఎంలో డబ్బులు తీసుకునేందుకు ఎండి.అసిఫ్ అనే వ్యాపారి శుక్రవారం ఉదయం వెళ్లగా డబ్బులు తిరిగి చెల్లించిన అసిఫ్ నిజాయితీని మెచ్చుకుని అభినందించారు. అసిఫ్ ను పాత్రికేయులు ఖాజా హామీదుద్దీన్, ఎండిఅస్లాం, ఆరిఫ్ లు అభినందించారు. గురువారం రాత్రి ఎటీఎం డిపాజిట్ మిషన్ నుండి డబ్బు రాలేదని ఒక ఖాతాదారుడు శుక్రవారం ఉదయం వచ్చి తమకు ఫిర్యాదు చేశాడని బ్యాంకు అధికారులు పేర్కొన్నారు. మళ్లీ రాగానే డబ్బు అప్పగిస్తామన్నారు. గురువారం రాత్రి నుండి శుక్రవారం ఉదయం వరకు ఎవరు రాకపోగా వచ్చిన ఖాతాదారుడి దృష్టికి రావడం అతను నిజాయితీగా అప్పగించడం యాధ్రుచ్ఛికంగా జరగడం సంతోషాన్నిచ్చింది. ఏటీఎం డిపాజిట్ చేసే సమయాన మిషన్లో అనేక సాంకేతిక లోపాలు ఏర్పడుతున్నాయని వాటిని బ్యాంకు సిబ్బంది పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు .



ఎటిఎం డిపాజిట్ మిషన్ అవుట్ లెట్ వద్ద పది వేల రూపాయలు ఉండటం గమనించి వాటిని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా డిప్యూటీ మేనేజర్ జి.నరేందర్ కు సెక్యూరిటీ సిబ్బంది ఎస్ కే భాషా తో అప్పగించారు.



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

### ఎస్పీ సునీత రెడ్డి గారు



**పెబ్బేరు మార్చి 13 ప్రభాత సూర్య:** మతసామరస్యానికి ప్రతీకలని పండగలు జరుపుకోవడం వలన ప్రజల మధ్యన స్నేహపూర్వక సంబంధాలు ఏర్పడతాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పెబ్బేరు మున్సిపాలిటీలోని మసీదులో ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే గారితో పాటు జిల్లా ఎస్పీ సునీత రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన ముస్లిం సోదరులకు ప్రభుత్వం తరఫున అందించే తోఫాల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు 20 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి బెడ్ నిర్మాణాన్ని వారు ప్రారంభించారు. అనంతరం ముస్లిం సోదరులకు ప్రభుత్వం తరఫున అందించే తోపాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్, ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, పెబ్బేరు మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు మున్సిపల్ కమిషనర్, తాసిల్దార్, బీసీ వెల్ఫేర్ అధికారులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి : ఎస్సై జగన్






**సంస్థాన్ నారాయణపురం, మార్చి 13(ప్రభాత సూర్య ):**రంజాన్ పండుగను ముస్లిం సోదరులు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో రంజాన్ పండుగ సందర్భంగా ఎండి రహీం షరీఫ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ,ఎస్సై జగన్ హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు ఏర్పాటుచేసిన విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రంజాన్ పండుగ ఉత్సవాన్ని ముస్లిం సోదరులు ప్రజలలో మమేకమై పండుగను జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగాం సర్పంచ్ లోడె రఘు , కత్తుల లక్ష్మయ్య, మాధగోని జంగయ్య గౌడ్, వార్డ్ మెంబర్లు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితునికుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్రిగూడ మార్చ్ 13 ప్రభాత సూర్య :** మర్రిగూడ మండలంలోని దామెర భీమనపల్లి గ్రామానికి చెందిన ఇటీవల అనారోగ్యానికి గురై మరణించిన తన తోటి 10వ తర్గతి స్నేహితుడు జంపాల నాగరాజు కి 2002 10వ తరగతి బ్యాచ్ తన కుటుంబానికి స్నేహితులందరూ కలిసి 50 వేల రూపాయలను వారి కుటుంబానికి బార్య అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో వనమాల మహేష్, చిత్రపు గణేష్, దాసరి అశోక్, మెట్టు రమేష్, దామర మధు, నారెడ్డి రఘు మా రెడ్డి, జోర్రిగల వెంకట్, సిరాగోని వెంకట్, జంపాల చంద్రశేఖర్, మూడవత్ శ్రీను,నాగేష్, దామర సైదులు పగిళ్ల రామకృష్ణ ,మరియు ఇతర వారి యొక్క టెన్త్ క్లాస్ ఫ్రెండ్స్ ఇందులో పాల్గొన్నారు



# ఏఐ వల్ల కొన్ని ఉద్యోగాలు పోయినా మరిన్ని వస్తాయి

## గీతం కాంక్లేవ్ లో అభిప్రాయపడ్డ పరిశ్రమ నిపుణులు





**పటాన్చెరు, మార్చి 13,ప్రభాత సూర్య :** మండలం లోని కృత్రిమ మేధస్సు (ఏఐ) విస్తృత వినియోగం వల్ల తొలి దశలో కొన్ని ఉద్యోగాలు పోయినా, ముమ్ముందు మరిన్ని అందుబాటులోకి వస్తాయని పరిశ్రమ నిపుణులు అభిప్రాయపడ్డారు. 2030 నాటికి ప్రపంచ వ్యాప్తంగా 8.5 కోట్ల ఉద్యోగాలను ఏఐ స్థానభ్రంశం చేయవచ్చని, అదే సమయంలో 9.7 కోట్ల కొత్త ఉద్యోగాలు అందుబాటులో వస్తాయని అంచనా వేశారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని కెరీర్ గైడెన్స్ సెంటర్ (సీజీసీ) ఆధ్వర్యంలో 'భవిష్యత్తును ఇంజనీరింగ్ చేయడం: ప్రధాన రంగాలలో ఆవిష్కరణలు' అనే అంశంపై శుక్రవారం నిర్వహించిన మూడవ దఫా ఇండస్ట్రీ కాంక్లేవ్ విజయవంతంగా ముగిసింది. రానున్న రోజులలో ఉద్యోగ మార్కెట్ విస్తరిస్తూనే ఉంటుందని, అయితే ఏఐ ఆధారిత యుగానికి తగిన నైపుణ్యాలను విద్యార్థులు సమకూర్చుకోవాలని నిపుణులు సూచించారు. ముఖ్యంగా ఇంటర్న్ షిప్ లు, పరిశ్రమల సందర్శన, ఆచరణాత్మక అభ్యాసం ద్వారా తమ జ్ఞానాన్ని నిరంతరం మెరుగుపరచుకోవాలన్నారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను, ముఖ్యంగా రోజువారీ జీవితంలో అంతర్భాగంగా మారిన ఏఐపై పట్టు సాధించాలని ప్రోత్సహించారు. పరిశ్రమతో సహకారం, చురుకైన అభ్యాసం, సానుకూల దృక్పథం యొక్క ప్రాముఖ్యతను కూడా వారు నొక్కి చెప్పారు. సాంకేతిక నైపుణ్యాలు, జ్ఞానానికి మించి నియామకాలలో 75 శాతం విజయానికి ఆయా అభ్యర్థుల ప్రవర్తన, వైఖరి కారణమని వారు స్పష్టీకరించారు. కోర్ ఇంజనీరింగ్ కు పెద్దపీట వేస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టడంపై గీతం యాజమాన్యాన్ని అభినందించారు. దీనివల్ల పరిశ్రమ-విద్యా సంస్థల మధ్య అంతరం తగ్గి అందరికీ మేలు జరుగుతుందున్నారు. ఈ కాంక్లేవ్ ప్రారంభోత్సవంలో ఎన్ఎక్స్ పీ సెమీకండక్టర్స్ లో ఇండియా ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ అధిపతి ప్రీత్ యాదవ్, స్టెల్లాంటిస్ లో డెలివరీ లీడ్ సుమన్ గోర్లా ముఖ్య అతిథులుగా పాల్గొని, కీలకోపన్యాసాలు చేశారు. కోర్ ఇంజనీరింగ్ రంగాల భవిష్యత్తును రూపొందించడంలో ఆవిష్కరణ, పరిశ్రమ-విద్యా సంస్థల సహకారం యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను వారు ప్రధానంగా ప్రస్తావించారు. ఇండస్ట్రీ కాంక్లేవ్ లో భాగంగా, ప్రముఖ పరిశ్రమ నిపుణులతో మూడు ప్యానెల్ చర్చలు జరిగాయి. 'పారిశ్రామిక భవిష్యత్తును నడిపించడం: శక్తి, చలనశీలత, తయారీ' శీర్షికన జరిగిన తొలి ప్యానెల్ చర్చలో యాక్సిస్ ఎనర్జీ మానవ వనరుల విభాగాధిపతి వీణ పుత్రేవుల; ప్రజ్ ఇండస్ట్రీస్ డీజీఎం యోగేష్ ఖటాలే; ఓడీఎఫ్ డీజీఎం కె.సి. మోహన్; అల్ట్రాటెక్ అధిపతి (ఆపరేషన్స్-సెల్స్) ఎన్. శ్రీనివాసరావు పాల్గొన్నారు. దీనిని మెకానికల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జయ ప్రకాష్ శ్రీవాస్తవ సమన్వయం చేశారు.

**'వ్యూహాత్మక మార్పు:** హార్స్ పవర్ నుంచి కంప్యూట్ పవర్'కు అనే అంశంపై నిర్వహించిన రెండో ప్యానెల్ చర్చలో డ్రోనవేషన్ ఇండస్ట్రియల్ ఏఐ డ్రోన్ సీఈవో డాక్టర్ సౌరభ్ శ్రీవాస్తవ; ఎంఓసార్ట్స్ సీటీవో డాక్టర్ ఎ. కృష్ణకాంత్; అనలాగ్ పోర్ట్ లో అనలాగ్ ఇంజనీరింగ్ డైరెక్టర్ వై. షమీర్; బాష్ ఫంక్షనల్ ఎక్సలెన్స్ లీడ్ వంశీ మగపు; గ్లోబల్ ఫౌండ్రీస్ ఎస్ఎంటీఎస్ డిజైన్ ఇంజనీర్ ప్రియాంకర్ మాథురియా పాల్గొన్నారు. దీనిని గీతం బీటెక్ (ఈఈసీఈ) మూడో ఏడాది విద్యార్థిని పర్ణిక సురేష్ సూరిసెట్టి సమన్వయం చేశారు.

**'సాంకేతిక నైపుణ్యాలకు మించి సామర్థ్యాలను పెంపొందించడం:** కోర్ ఇంజనీరింగ్ లో అవకాశాలు' శీర్షిక జరిగిన మూడో ప్యానెల్ చర్చలో బాష్ యూనివర్సిటీ రిలేషన్స్ ప్రణీత్ సరన్; స్టెల్లాంటిస్ లోని టాలెంట్ అక్విజిషన్ లీడ్ నిషితా రాయ్ పాల్గొనగా, సీజీసీ ప్రతినిధి ఎల్. వంశీకృష్ణ సమన్వయం చేశారు. ఈ సందర్భంగా ప్యానలిస్టులు గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని అత్యాధునిక ప్రయోగశాలలు, మౌలిక సదుపాయాలను సందర్శించారు. అధునాతన అభ్యాసం, పరిశోధనలకు మద్దతుగా ప్రపంచ స్థాయి సౌకర్యాలను ఏర్పాటు చేసినందుకు విశ్వవిద్యాలయ యాజమాన్యాన్ని వారు అభినందించారు. తొలుత, గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు స్వాగతోపన్యాసం చేయగా, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి సూచించారు. సీజీసీ అసిస్టెంట్ మేనేజర్ కె.వాసుదేవ్ వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. ఇందులో సీజీసీ డైరెక్టర్ డాక్టర్ కె. మమతారెడ్డి, కోర్ ఇంజనీరింగ్ అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు..

### రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి...

**ఆలేరు మార్చి 13 ప్రభాత సూర్య...:** ఆలేరు పట్టణంలో మస్కస్ (పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న) మసీదులో ముస్లిం పెద్దలకు రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి పండ్లతో ఇఫ్తార్ విందును అందించారు. వారితో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు.సామూహిక నవాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి ముస్లిం భక్తిశ్రద్ధలతో ఆత్మను, శరీరాన్ని శుద్ధి చేసుకుంటూ పేదలకు దానధర్మాలు చేయడం పవిత్ర రంజాన్ మాసం ప్రతీక అని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతిక అని అన్నారు. అలాగే మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్ మాట్లాడుతూ రంజాన్ పండుగ సోదర భావానికి క్రమశిక్షణకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జూకంటి సంపత్, పస్తం ఆంజనేయులు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్,మాజీ సర్పంచ్ చింతకింది మురళి, కందగట్ల నరేందర్, ఎండి సలీం, ఎండి జైనుద్దీన్,ఎండి రఫీ, ఎండి గౌస్, ఎండి ఖలీల్, ఎండి బాబా, ముస్లిం కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లి మండల కేంద్రంలో కుమ్మరి సంఘం అటుకూరి మొల్ల జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.



**తుర్కపల్లి మార్చ్ 13 ప్రభాత సూర్య:తుర్కపల్లి కుమ్మరి మొల్లమాంబ (మొల్ల):** రామాయణం 16 వ శతాబ్దంలో అటుకురి మొల్ల రామాయణం రాసింది తొలి తెలుగు అనువాద రచయిత్రిగా మొల్లమాంబ పేరు ప్రసిద్ధి పొందింది.ప్రతి సంవత్సరం మొల్ల జయంతి మార్చ్ 13 న జరుపుకుంటారు .ఈ కారిక్రమంలో కుమ్మరి సంఘం సభ్యులు పాల్గొని,ప్రతి మండలానికి ఒక మొల్ల విగ్రహాన్ని ప్రతిష్టించాలని కోరారు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొల్ల జయంతి అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేసి... కుమ్మర కుల బాంధవులకు మొల్లమాంబ జయంతి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది... జై కుమ్మర-జై జై కుమ్మర

## నేషనల్ ఒలంపియా టెస్ట్‌లో నల్లగొండలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థుల ప్రతిభ

### అభినందించిన మేయర్ చైతన్య శ్రీనివాస్ రెడ్డి



**నల్గొండ ప్రభాత సూర్య:** నల్లగొండలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థుల ప్రతిభ -- నేషనల్ ఒలంపియా టెస్ట్‌లో గ్రాండ్ ప్రైజ్ సాధన విద్యార్థినులు పండు ఋగ్వేదిత గ్రాండ్ ప్రైజ్‌తో పాటు సహస్ర మొదటి ప్రైజ్‌ను గెలుచుకుని పాఠశాలకు గౌరవంప్రతిభ కనబర్చిన విద్యార్థులను నల్లగొండ నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అభినందన విద్యార్థులు కష్టపడి చదివి బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించిన మేయర్ విద్యార్థుల విజయానికి కృషి చేసిన చైతన్య విద్యాసంస్థల అధ్యాపకులను ప్రశంసించిన మేయర్. కార్యక్రమంలో నల్లగొండ నగరపాలిక కమిషనర్ బి శరత్ చంద్ర, స్కూల్ డైరెక్టర్లు మల్లెపాటి శ్రీధర్,శ్రీవిద్య,ఏజీఎంలు సుజాత, నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ నాగరాజు,రాజేందర్ సాయి రెడ్డి, వాసవి మరియు విద్యార్థిని-విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు



## ఘనంగా శ్రీశ్రీశ్రీ పలుగు మీది నల్ల పోచమ్మ తల్లి జాతర మహోత్సవం




**ప్రభాత సూర్య నర్సాపూర్ మార్చి13:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం షేర్ కంపల్లి గ్రామ శివారులో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ పలుగు మీది నల్ల పోచమ్మ జాతర మహోత్సవాలు రెండవ రోజు ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం రెండవ రోజు అమ్మవారి జాతరలో భాగంగా అగ్నిగుండాలు, అమ్మవారికి గ్రామస్తులు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ శర్మ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు ఆలయ ఈవో గార్ల ఆధ్వర్యంలో అమ్మవారి జాతర ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇకపోతే ఇక్కడ అమ్మవారు స్వయంభుగా వెలిశారని, అమ్మవారిని మనసులో తలుచుకొని పూజలు నిర్వహిస్తే కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పు అమ్మవారని తెలిపారు. అమ్మవారి బ్రహ్మోత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలతోపాటు సంగారెడ్డి జిల్లాలోని అనేక గ్రామాల నుండి ఈ బ్రహ్మోత్సవాలకు ప్రజలు తరలి వస్తారని తెలిపారు. అలాగే హైదరాబాద్కు కూతవేటు దూరంలో ఉన్న ఆలయం కు నగర ప్రజలు భారీ ఎత్తున తరలి వస్తారని శ్రీకాంత్ శర్మ తెలిపారు. అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిన్న ఈరోజు కార్యక్రమాలు పూర్తి అయ్యాయని రేపు బండ్లు బోనాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అందుకే అమ్మవారిని దర్శించుకోవడం కోసం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆయన భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్



**కుత్బుల్లాపూర్, మార్చి 13 (ప్రభాత సూర్య):** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, గాంధీనగర్ లోని (రాయల్ ప్యాలెస్ లో ) ముద్దపురం శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయమైన ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ హాజరై రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ రంజాన్ మాసం ఉపవాసం, ప్రార్థనలు, దానం, సహనానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన కాలమని అన్నారు. సమాజంలో ప్రేమ, సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం పెంపొందించడంలో ఇలాంటి ఇఫ్తార్ విందులు ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అన్ని మతాల ప్రజలు కలిసి పాల్గొనే ఈ కార్యక్రమాలు సామాజిక ఐక్యతను మరింత బలపరుస్తాయని తెలిపారు. అదేవిధంగా మైనార్టీ సోదరులందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మైనారిటీ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థన చేసి ఉపవాస దీక్ష విరమణ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, నక్క ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న 26వ డివిజన్ కార్పొరేటర్ మొయినా



**నల్గొండ ప్రభాత సూర్య :** నల్గొండ పట్టణ పాతబస్తీ గంజి వద్ద ఏర్పాటుచేసిన ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరుల కు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు శుక్రవారం సాయంత్రం 26వ డివిజన్ కార్పొరేటర్ మొయినుద్దీన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు అత్యంత వైభవంగా జరిగింది. రంజాన్ మాసం పురస్కరించుకొని ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు విరమించి, ముస్లింలు మత సామరస్యాన్ని చాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పండుగ సోదరభావానికి, క్రమశిక్షణకు నిదర్శనమని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండాలని, అల్లాహ్ ఆశీస్సులు అందరికీ కలగాలని ఆకాంక్షించారు. సాయంత్రం ప్రార్థనల అనంతరం అందరూ కలిసి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నయీమ్, జానీ, సలాం, అస్లాం, బాబా,తయాబ్, ఇంతియాజ్, మహమ్మద్ షరీఫ్ ఖాన్, పలువురు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇఫ్తార్ వేడుకను జయప్రదం చేశారు.

# నర్సాపూర్ పట్టణంలో హోటళ్లపై సివిల్ సప్లై, ప్రత్యేక టార్స్క్ ఫోర్స్ దాడులు

### 46రు గృహ అవసరాల సిలిండర్లు పట్టివేత.

## కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్న సివిల్ సప్లై డిఎస్పి వెంకటేశం



**ప్రభాత సూర్య నర్సాపూర్ మార్చి13:** మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలో శుక్రవారం రోజు ఉదయం 8 గంటల ప్రాంతంలో నర్సాపూర్ పట్టణంలో ఉన్న హోటల్స్, దాబాలు, రెస్టారెంట్లు, టీ పాయింట్లు, కర్రీ పాయింట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల పైన సివిల్ సప్లై అధికారులు, తెలంగాణ ప్రత్యేక టార్స్క ఫోర్స్ అధికారుల ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అధికారులు గ్రూపులుగా విడిపోయి వివిధ హోటల్స్ పైన, టీ పాయింట్లు, బిర్యానీ సెంటర్ల పైన, దాభాలపై దాడులు చేసి 46 గృహ అవసరాల సిలిండర్లను పట్టుకున్నారు. ఇకపోతే నర్సాపూర్ పట్టణంలో ఉన్న ద్వారక గ్యాస్ ఏజెన్సీ ద్వారా హెచ్.పీ గ్యాస్ నర్సాపూర్ పట్టణం తో పాటు ఇతర గ్రామీణ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. అయితే విస్తుపోయే నిజమేంటంటే దాడులు చేసి పట్టుకున్న గ్యాస్ సిలిండర్లలో హెచ్.పీ గ్యాస్ సిలిండరలు ఎక్కువగా ఉన్నాయి. ఈ విషయమై గ్యాస్ ఏజెన్సీ యజమానులతో విలేకరులు ప్రస్తావించగా ఈ సిలిండర్లు మేము నేరుగా ఇచ్చినవి కావని మాట దాటేసే ప్రయత్నం చేశారు. ఇంత జరుగుతున్న ప్రభుత్వం ఇన్ని రోజులు ఎలాంటి చర్యలకు నోచుకోలేదని ప్రశ్న ఇక్కడ కొసమెరుపు. ఇజ్రాయిల్, ఇరాన్ యుద్ధంలో భాగంగా గ్యాస్ సరపరలో ఇబ్బందులు ఎదురవుతున్న తరుణంలో మాత్రమే ఇలాంటి చర్యలకు అధికారులు పునుకున్నారే తప్ప ఏనాడు కూడా నర్సాపూర్ పట్టణంలో ఇలాంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు అంటున్నారు. ప్రజలకు చేరవలసిన గృహ అవసరాలకు సంబంధించిన ఈ సిలిండర్ లను కాసులకు కక్కుర్తి పడి కొంతమంది పక్కదారి పట్టిస్తున్నారని ప్రజలు అంటున్నారు. అయితే ఈరోజు దొరికిన గ్యాస్ సిలిండర్లలో హెచ్పి గ్యాస్ కు సంబంధించిన సిలిండర్లు 38, ఇండియన్ గ్యాస్ సిలిండర్లు రెండు, భారత్ గ్యాస్ 6 సిలిండర్లు పట్టుకున్నట్లు తెలిపారు. అక్రమంగా గృహ అవసరాల సిలిండర్లను కమర్షియల్ అవసరాలకు వాడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అధికారులు హెచ్చరించారు.

## ఎమ్మెల్యే మా గట్టుప్పల్ మండలాన్ని కూడా పట్టించుకోండి

### పెన్షన్ రాక ఇబ్బంది పడుతున్న వారిని ఆదుకోండి.

### ఇడం కైలాసం బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్.ఇడం కైలాసం



**గట్టుపల్ ప్రభాత సూర్య మార్చి13:**గట్టుప్పల మండల కేంద్రం లో పెన్షన్ రాక ఇబ్బంది పడుతున్న బాధితులను బి.ఆర్.ఎస్.పార్టీ. గట్టుప్పలమండల కన్వీనర్ ఇడం కైలాసం కలిసి వారితో మాట్లాడిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం పెన్షన్ లు సరిగా ఇవ్వలేదని ఆరోపిస్తూ అధికారం లోకి వచ్చిందని, కానీ ప్రభుత్వం వచ్చి 2 సంవత్సరాలు దాటిన అర్హత ఉండి నేటికి పెన్షన్ రాక గట్టుప్పల మండలం లో దాదాపు 300మంది ఇబ్బంది పడుతున్నా రని తెలిపారు. ఈ సందర్భంగా మొన్నటి మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో భాగంగా పెన్షన్ రాని వారికి సొంతంగా పెన్షన్ ఇస్తానని తెలిపినందుకు మీూ రాజగోపాల్ రెడ్డి కి అభినందనలు తెలుపుతున్నామని, అదే సందర్భములో మా గట్టుప్పల మండలాన్ని కూడా పట్టించుకొని మా మండలంలో పెన్షన్ రాని వారిని సహకరిం చాలని కోరారు. ప్రభుత్వం మాటలు కోటలు దాటుతున్నాయని చేతలు గడప దాటడం లేదని అన్నారు. వెంటనే మాటలతో కాకుండా చేతల్లో చూపాలని అన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడు , పెన్నులు బహుకరణ

ఆలేరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సారాజిపేట గ్రామంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థి ఎంబ భారతీరాజా శుక్రవారం రోజున పరీక్ష పాడ్స్ పెన్నులు పరీక్ష సామాగ్రిని అందించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి జ్యోతి రాజ్ మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు మంచి గౌరవం తేవాలని భవిష్యత్తులో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని అన్నారు. అలాగే ఎంబా భారతి రాజు మాట్లాడుతూ సంస్కారవంతమైన జీవితం లో ఎదగాలని అన్నారు. బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు దాతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి రాజేశ్వరరావు ,సంజీవరెడ్డి, కాంతారావు, గడసంతల మధుసూదన్, దయాకర్, శ్రీనివాస్, దివాకర్ ,ఎలేంద్ర తదితరులు పాల్గొన్నారు






### రామగిరి లో చలివేంద్రాన్ని ప్రారంభించిన

## యామ కవిత దయాకర్

**నల్గొండ ప్రభాత సూర్య :** నల్గొండ పట్టణ కేంద్రంలో ఉమెన్స్ డిగ్రీ ప్రభుత్వ కళాశాల ఎదురుగా శుక్రవారం దిచన్ పల్లి కరుణాకర్ రావు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని 48వ డివిజన్ కార్పొరేటర్ యామ కవితా దయాకర్, ప్రారంభించి మాట్లాడారు. ప్రతి వేసవికాలంలో శరీరం నిర్జలీకరణం కాకుండా పాదచారుల, ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రతి సంవత్సరం ఏర్పాటు చేస్తామని అదేవిధంగా మానవసేవే మాధవసేవ అని గుర్తు చేశారు సమాజంలో ప్రతి ప్రతి ఒక్కరూ తోటి వారికి సహాయం చేయాలని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని దాహార్తిని తీసుకోగలరని తెలిపారు. అనంతరం కర్ణాకర్ రావుని అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రవీణ్,విజయ్, అమరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబజయంతి వేడుకలు



గట్టుపల్ ప్రభాత సూర్య మార్చి. 13:గట్టుప్పల్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం గట్టుప్పల్ మండల అధ్యక్షులు టేకుమట్ల శ్రీరాములు ఆధ్వర్యంలో తొలి తెలుగు కవయిత్రి మొలమాంబ జయంతి ఉత్సవాన్ని నిర్వహించడం జరిగినది. ఈ ఉత్సవంలో మండలంలోని కుమ్మరులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొల్లమాంబ వివిధ భాషల్లో ఉన్న రామాయణాన్ని మొట్టమొదటిసారిగా తెలుగులో రచించి అందరికీ అందుబాటులో తీసుకు వచ్చినది. కావున వీరిని ఆదర్శంగా తీసుకుని కుమ్మరులందరూ విద్య ,ఉద్యోగ, ఆర్థిక ,రాజకీయంగా అభివృద్ధి చెందాలని పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో చిలువేరు శంకరయ్య, చిలువేరు ప్రదీప్, చిలువేరు ప్రవీణ్ ,చిలువేరు ప్రశాంత్,టేకుమట్ల రాజు ,బొడ్డుపల్లి యాదయ్య, చిలువేరు దుర్గయ్య, ఏరుకొండ శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైలం వెళ్లిన గవర్నర్ శుక్లా

## మన్ననూరులో స్వాగతం పలికన కలెక్టర్

నాగర్ కర్నూల్: రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు నాగర్‌కర్నూల్ జిల్లా యంత్రాంగం ఘన స్వాగతం పలికింది. గవర్నర్ కుటుంబ సమేతంగా కలిసి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను దర్శించు కునేందుకు హైదరాబాద్ నుంచి నేరుగా రోడ్డు మార్గాన శ్రీశైలం దర్శనానికి వెళ్తూ మార్గమధ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మున్ననూర్ గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ టూరిజం మృగవాణి గెస్ట్ హౌస్‌కు శుక్రవారం సాయంత్రం చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కాసేపు విరామం అనంతరం శ్రీశైలం దర్శనానికి బయలు దేరి వెళ్లారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌జె దొర మృతికి కెసిఆర్ సంతాపం

హైదరాబాద్: నాటి ఉమ్మడి రాష్ట్ర డీజీపీగా పని చేసిన మాజీ పోలీసు ఉన్నతాధికారి హెచ్ జె దొర మరణం పట్ల తెలంగాణ తొలి ముఖ్యమంత్రి , బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. పోలీస్ శాఖలో పలు హోదాల్లో బాధ్యతలను చేపట్టి, వినూత్న సంస్కరణలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం హెచ్ జె దొర కృషి చేశారని కొనియాడారు. హెచ్‌జే దొర మరణం పట్ల కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఉమ్మడి ఏపీ మాజీ డీజీపీ హెచ్ జే దొర నిమ్స్ లో చికిత్స పొందుతూ కన్ను మూశారు. ÷రింత కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధి తో బాధ పడుతూ డయాలసిస్ చేయించు కుంటున్నారు. ఉదయం తీవ్ర అస్వస్థతకు గురికావడం తో నిమ్స్ ఏఆర్‌సీయూ చికిత్స అందిస్తుండగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. 1965 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన దొర ఉమ్మడి ఏపీలో మొదట అడిషనల్ డీజీపీగా అనంతరం డీజీపీగా పనిచేశారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన దొర 1993లో పీపుల్స్‌వార్ గ్రూప్ లక్ష్యంగా చేసుకున్న 40 మంది కీలక పోలీసు అధికారుల జాబితాలో ఆయన పేరుకూడా ఉంది.

# రష్యా నుంచి చమురు కొనుగోళ్లు

వాషింగ్టన్: ఇరాన్ - ఇజ్రాయెల్, అమెరికాల ఉద్రిక్తతల నేపథ్యంలో తీవ్ర ఇంధన సంక్షోభం ఎదుర్కొంటున్న వేళ ప్రపంచ దేశాలకు కాస్త ఉపశమనం లభించింది. రష్యా చమురు కొనుగోలుకు స్వల్పకాలికంగా అనుమతినిస్తూ అమెరికా ఉత్తర్వులు జారీ చేసింది. సముద్రంలో నిలిచిపోయిన చమురును కొనుగోలు చేసేందుకు ఏప్రిల్ 11 వరకు అవకాశం కల్పించింది. ఇరాన్ - ఇజ్రాయెల్ మధ్య యుద్ధం కారణంగా ప్రపంచ ఇంధన మార్కెట్లో నెలకొన్న అనిశ్చితిని తొలగించేందుకు అమెరికా ఈ నిర్ణయం తీసుకుంది. మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్యుడికి భారంగా మారుతున్న తరణంలో గ్లోబల్ ఎనర్జీ మార్కెట్‌లో స్థిరత్వాన్ని తీసుకు రావడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్టు అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. 'ప్రపంచ ఇంధన మార్కెట్‌లో స్థిరత్వాన్ని పెంపొందించడం, ధరలను అదుపులో ఉంచేందుకే ట్రంప్ ఈ నిర్ణయాత్మక చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతానికి సముద్రంలో నిలిచిపోయిన చమురు రవాణాకు మాత్రమే ఈ అనుమతులు వర్తిస్తాయి' అని బెసెంట్ స్పష్టం చేశారు. రష్యాపై ఆంక్షలు అమల్లో ఉన్నప్పటి కీ అమెరికా తాత్కాలిక సడలింపులతో పుతిన్ ప్రభుత్వానికి పెద్దగా ఆర్థిక ప్రయోజనం ఉండదని బెసెంట్ అన్నారు. రష్యాకు వచ్చే ఆదాయంలో అధిక భాగం చమురు వెలికితీసే సమయంలోనే పన్నుల రూపంలో అందుతుందని, ఇప్పుడు రవాణాలో ఉన్న చమురు అమ్మకం వల్ల వారికి అదనపు ప్రయోజనమేమీ ఉండదని ఆయన వివరించారు. ఈ నిర్ణయం వల్ల స్వల్పకాలికంగా ధరలు పెరిగినా.. దీర్ఘకాలంలో అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఇది ఎంతో మేలుచేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అయితే.. తాజా సడలింపులతో మార్చి 12 నాటికి నౌకల్లో లోడ్ అయిన రష్యా ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులను ఏప్రిల్ 11 వరకు విక్రయించుకోవచ్చు.


## నిజామాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

44వ జాతీయ రహదారిపై టూరిస్ట్ బస్సు అర్ధరాత్రి 2 గంటల సమయంలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు మృతిచెందగా.. పలువురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. హుటాహుటిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... టూరిస్ట్ బస్సు వేగంగా ప్రయాణిస్తుండగా.. డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడం తో బస్సు ఒక్కసారిగా బోల్తా పడింది. ఈ ప్రమాదం గన్నారం గ్రామ శివారులోని బ్రహ్మంగారి ఆలయం దగ్గర చోటుచేసుకుంది. ఈ ఘటన జరిగిన సమయంలో బస్సులో 36 మంది ప్రయాణికులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు హాజరైన ఎమ్మెల్యే

## లబ్ధిదారులకు వస్త్రాలు అందజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి






**పెబ్బేరు మార్చి 13 ప్రభాత సూర్య:** ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినా లబ్ధిదారుల గృహప్రవేశాలకు హాజరైన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుక్రవారం పెబ్బేరు మున్సిపాలిటీలోని శిరీష కురుమూర్తి గారి ఇంటి గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే .దంపతులకు నూతన వస్త్రాన్ని అందించి అభినందనలు తెలియజేశారు. గొల్ల సత్యమ్మ ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం హాజరైన ఎమ్మెల్యే వారికి నూతన వస్త్రం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్వతి (సువర్ణ) ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే హాజరై వారికి నూతన వస్త్రాలను అందించి అభినందనలు తెలియజేశారు 1 వార్డ్ కు చెందిన శాంతన్న గారి ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే గారు హాజరై నూతన వస్త్రాల అందించి వారిని అభినందించారు ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సొంత ఇల్లు కట్టుకోవాలని ఉన్న తమకు ఆర్థిక పరిస్థితి సరిగా లేక పాత ఇండ్లలోనే ఉంటూ తీవ్ర ఇబ్బందులతో కాలం వెలదీశామని గత ప్రభుత్వంలో తమకు ఇల్లు మంజూరు అవుతాయని అనుకున్న ఎదురుచూపే మిగిలింది తప్ప సొంతింటి కల నెరవే వేయలేదని వారు వాపోయారు తమ సొంత ఇంటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గారికి లబ్ధిదారులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అక్కిశ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి. మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు, ప్రమోదుని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, పెబ్బేరు మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కొంతమంది దయాకర్ రెడ్డి. రంజిత్ కుమార్. రంగం నరసింహ. రాములు యాదవ్. సత్యం. తదితరులు పాల్గొన్నారు

## కుమ్మర సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో

# మొల్లమాంబ విగ్రహం ఆవిష్కరణ





విగ్రహాన్ని ఆవిష్కరించిన ఖమ్మం మేయర్ పూనుకొల్లు నీరజ

**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి):** కుమ్మర సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం ట్యాంక్ బండ్ నందు తొలి తెలుగు కవియిత్రి శ్రీ శ్రీ శ్రీ ఆతుకూరి మొల్లమాంబ విగ్రహం ఆవిష్కరణ ఖమ్మం నగరపాలక సంస్థ మేయర్ పూనుకోల్లు నీరజ ఆవిష్కరించారు. మున్సిపల్ కార్పొరేటర్ పద్మ శాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళీ మొల్లమాంబ జయంతి ఉత్సవాలు ప్రారంబించారు. కుమ్మరి కులబంధువులు రాష్ట్ర రాజకీయ విభాగం అధ్యక్షులు కొత్తపల్లి రమేష్ రాష్ట్ర కార్యదర్శి దరిపల్లి శ్రీనివాసులు జిల్లా అధ్యక్షులు కుదురుపాక నర్సయ్య నగరపాలక అధ్యక్షులు తొర్లికొండ నర్సింహరావు చనగారపు సత్యనారాయణ దరిల్లి కళావతి విగ్రహం ధాత కోలిచల బ్రహ్మయ్య - విజయ ఎన్నారై కొలిచలం పూర్ణచంద్రరావు కి ప్రత్యేకంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కోలిచలం గీతా గుమ్మడిధల వెంకట నారాయణ స్టీల్ రేరింగ్ దాత కోడూరి లక్ష్మణ్రావు గ్రానైట్ ధాత దరిపల్లి కోటయ్య ఓరుగంటి శేషగిరి గుమ్మడిదల సుబ్బారావు గొల్లపల్లి సత్యనారాయణ దరిపల్లి కిరణ్ -స్వాతి తిగుళ్ల రమణ దండు కృష్ణ గుండాల సర్వయ్య చాతరాజు పల్లిశేషగిరి కోలిపాక నాగమణి బాడిశ వెంకటేశ్వర్లు కాంపాటి హనుమంతరావు తొర్లి కొండ శ్రీనివాసు తధితరులు పాల్గొన్నారు.



# ముస్లింల సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్

## గజ్వేల్ ఇఫ్తార్ విందులో హరీష్ రావు విమర్శలు

గజ్వేల్,మార్చి13: రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని మదీనా మసీదులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లింలు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు, గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి వారు ఇఫ్తార్ విందులో పాల్గొని, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. 'ముస్లిం సోదరులకు రంజాన్ అత్యంత ప్రాముఖ్యమైన మాసం. ఆకలితో అలమటించే పేదవారి కడుపు బాధ ఎలా ఉంటుందో ఈ ఉపవాస దీక్షల ద్వారా ప్రతి ఒక్కరికి అర్థమవుతుందని' అన్నారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై స్పందిస్తూ.. 'గల్ఫ్ దేశాలలో యుద్ధ వాతావరణం వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక భారం విపరీతంగా పెరిగిపోతోంది. దీని వల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. భవిష్యత్ లో పెట్రోల్ ధరలు పెరగడమే కాకుండా, గ్యాస్ సంక్షోభం ఏర్పడే ప్రమాదం ఉంది. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ముస్లిం సోదరుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం సోదరుల సంక్షేమం కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. గజ్వేల్ అభివృద్ధి కోసం ఇచ్చిన నిధులు తిరిగి వెనక్కి తీసుకుంది.

# ఆకలిగా ఉందని పకోడి తెమ్మన్న భార్య

## తీసుకుని వచ్చే సరికి ప్రియుడితో ఉడాయింపు

### యూపిలో అరుదైన ఘటన

లక్నో,మార్చి: భర్తను పకోడి తెమ్మనిచెప్పి పంపిన భార్య అతను తిరిగి వచ్చేసరికి ప్రియుడితో జంప్ అయ్యింది. ఉత్తరప్రదేశ్÷-లో ఈ ఘటన జరిగింది. పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవలే పెళ్లయిన ఈ యువ జంట బస్సులో బస్టాండ్‌కు చేరుకున్నారు. మరో బస్సు ఎక్కేందుకు వేచి ఉన్నారు. తనకు ఆకలిగా ఉన్నదని పకోడీలు తీసుకురావాలని భర్తకు భార్య చెప్పింది. అతడు కొని తెచ్చేసరికి మరో వ్యక్తితో ఆమె పారిపోయింది. దీంతో భార్య అదృశ్యంపై భర్త ఫిర్యాదు చేశాడు. ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అమ్రోహా జిల్లాకు చెందిన ప్రీతమ్ సింగ్‌కు రాంపూర్ జిల్లాకు చెందిన 18 ఏళ్ల రిమ్‌జిమ్‌తో గత ఏడాది డిసెంబర్ 1న పెళ్లి జరిగింది. ఇటీవల హోలీ పండగ కోసం ఆమె తన పుట్టింటికి వెళ్లింది. కాగా, భార్యను ఇంటికి తీసుకెళ్లేందుకు ప్రీతమ్ సింగ్ అత్తవారింటికి వెళ్లాడు. మార్చి 9న భార్య రిమ్‌జిమ్‌తో కలిసి బస్సులో ప్రయాణించాడు. మరో బస్సు మారేందుకు బిలారి బస్టాండ్ వద్ద వారు దిగారు. తమ ఊరు వెళ్లే బస్సు కోసం వేచి ఉన్నారు. మరోవైపు తనకు ఆకలిగా ఉన్నదని, వేడివేడి పకోడీలు తీసుకురమ్మని భర్త ప్రీతమ్ సింగ్‌కు భార్య రిమ్‌జిమ్ చెప్పింది. దీంతో బస్టాండ్ చివరలో ఉన్న షాపు వద్దకు అతడు వెళ్లాడు. పకోడీలు కొని తిరిగి వచ్చేసరికి భార్య కనిపించలేదు. మొబైల్ ఫోన్ స్విచ్చాఫ్‌లో ఉండటంతో ఆందోళన చెందాడు. ఆమె కోసం బస్టాండ్ అంతా వెతికాడు. అక్కడున్న వారిని ఆరా తీశాడు. ఒక వ్యక్తితో కలిసి భార్య వెళ్లినట్లు తెలుసుకున్నాడుకాగా, ఆందోళన చెందిన ప్రీతమ్ సింగ్ స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు. భార్య అదృశ్యంపై ఫిర్యాదు చేశాడు. ఆమె గ్రామానికి చెందిన యువకుడితో కలిసి పారిపోయి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశాడు. దీంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. రిమ్‌జిమ్ మొబైల్ ఫోన్ ట్రాక్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. బస్టాండ్ పరిసరాల్లోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.